

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 167

శనివారం 19-9-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 8 పైసలు

ఆహారం విషయంలో మరో 2 నెలలపాటు గడ్డుపరిస్థితి: ప్రధాని ప్రకటన

అయినా పెద్దఇబ్బందేమీ వుండదని అభయం: లోక్‌సభ చర్చకు జవాబు

ఈవారంనుంచీ ధారాళంగా దిగుమతులు: వ్యవసాయ ఫలసాయాల ధరలపై వచ్చేవారం రూ నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 :

ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై అయిదురోజుల చర్చకు జవాబిస్తూ, ఆహారవిషయంలో కనీసం వచ్చేరెండు నెలలైనా గడ్డుగా వుంటాయని అనుకుంటున్నా మన్నారు.

అయితే పెద్ద చిక్కులేమీ లేకుండానే ప్రస్తుత ఇబ్బందులను అధిగమించగలమని భావిస్తున్నట్లు కూడా చెప్పారు.

రబ్బీ పంటకు ధరలను త్వరలోనే ప్రకటించగలరనీ శాశ్వత వ్యవసాయధరల కమీషన్ జనవరిలో ఏర్పడుతుందనీ ఆహార ధాన్యాల వ్యాపారసంస్థ జనవరి ఫిబ్రవరిమాసాలలో ఏర్పడి, 'ప్రయోగాత్మకంగా' ప్రభుత్వ వ్యాపారం ప్రారంభిస్తుందనీ శ్రీ లాల్‌బహదూర్ చెప్పారు.

కాశ్మీర్ విషయంలో ప్రభుత్వ విధానంలో ఎట్టి మార్పులేదని శ్రీ లాల్‌బహదూర్ అన్నప్పుడు సభలో హర్షధ్వానాలు చెలరేగాయి. అయితే పర్వరం అభిప్రాయాలు తెలుసుకోనేందుకు అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కలుసుకోగోరు

తున్నానని ఆయన అన్నారు.

ఆహారం విషయంలో స్వయంసమృద్ధిని రెండుమూడేండ్లలో గాక, ఏడెనిమిదేండ్లలో క్రమానుగతంగా సాధించాలని ప్రభుత్వం తలుస్తోందనీ, ప్రస్తులానికి మనకెంత ఇష్టం లేకపోయినా ఇతర దేశాలనుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొనకతప్పదనీకూడా ప్రధాని అన్నారు.

శ్రీ లాల్‌బహదూర్ ఇంకా ఇట్లా అన్నారు: అమెరికా రేవులలో చిక్కులవల్ల మనకు పంపే ధాన్యాన్ని ఓడలకెక్కించడం ఆలస్యంఅయింది. కాని ఈ వారంనుంచి లగేజంత సరుకు మనకు చేరగలదు.

వ్యవసాయ ధరలపై ఝా కమిటీ నివేదిక సిద్ధమైనవారం అందుతుందనుకొంటున్నాము. రబ్బీపంటను రైతులు ఏధరకు అమ్మవలసిందీ త్వరలో ప్రకటిస్తాము.

టోకు, చిల్లర వ్యాపారస్థుల ధరలకు సంబంధించిన సిఫార్సులు ఈ వెలాఖరుకు లభ్యం కాగలవు.

వ్యవసాయ ధరల కమీషన్ శాశ్వతంగా వుంటుంది. ఇకపై వ్యవసాయ వస్తువులన్నిటికీ ధరలు నిర్ణయించే పని దానికి అప్పగించబడుతుంది.

ధాన్య వ్యాపారసంస్థ ప్రథమ దశలో జయప్రదంగా పనిచేస్తే మరొక అడుగుముందుకు వేయటమవుతుంది.

సమాజాభివృద్ధి కార్యక్రమం కొద్దినంవత్సరాలపాటు ఆహార ధాన్యాల అధికోత్పత్తి మీదనే దృష్టి కేంద్రీకరిస్తుంది. ఆ శాఖ ఉద్యోగులు గ్రామీణులతో కలిసిమెలిసివుండి, వారి కష్టనిష్ఠూరాలను తెలుసుకొని, వారికి తోడ్పడేటట్లు చేసేనిమిత్తం. బ్లాకులలోని జీవులన్నిటినీ ఉపసంహరిస్తాము.

చెఱకు అదనపు ధరను తక్షణం చెల్లించే ఏర్పాట్లు

శ్రీ సుబ్రహ్మణ్యానికి ఆంధ్రప్రదేశ్ చెఱకు ఉత్పత్తిదార్ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 :

ఆంధ్రప్రదేశ్ చెఱకు ఉత్పత్తిదార్ల ప్రతినిధివర్గ మొకటి నిన్న ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యాన్ని కలుసుకుని ఆయనకు విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు. ఈ ప్రతినిధివర్గానికి సామర్లకోట చెఱకు ఉత్పత్తిదార్ల సంఘం కార్యదర్శి శ్రీ వెన్న సూర్యారావు, కిర్లంపూడి పంచదారమిల్లుల చెఱకు ఉత్పత్తిదార్ల సంఘం (పిఠాపురం) అధ్యక్షుడు శ్రీ కె. వి. కొండలరావు, ఆంధ్రప్రదేశ్ చెఱకు ఉత్పత్తిదార్ల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. భావనాచారి నాయకత్వం వహించారు.

1958–59, 1959–60 చెఱకు పంటకాలాల్లో ఫ్యాక్టరీలకు సరఫరా చేయబడిన చెఱకు అదనపుధరను వెంటనే నిర్ణయించాలని, ఈసారి చెఱకును ఆడేకాలానికి ముందుగానే చెఱకు ఉత్పత్తిదార్లకు అదనపుధర–బోనస్–ను చెల్లించాలని ఫ్యాక్టరీలను ఆదేశించాలని వారు తమ విజ్ఞప్తిపత్రంలో పేర్కొన్నారు.

1960–61, 1961–62 కాలాలకు చెల్లించవలసిన అదనపుధరకు బదులు అడ్‌హాక్ చెల్లింపు జరగాలని వారుకోరారు. ఈ సంవత్సరాలలో చెఱకునుండి రాబట్టిన పంచదార అంతకుముందు సంవత్సరాలలోకన్నా బాగా ఎక్కువగా ఉన్నందున చెఱకు ఉత్పత్తిదార్లకు ఎక్కువ చెఱకును ఫ్యాక్టరీలకు సరఫరా చేసేందుకు ప్రోత్సాహకరంగా ఈ చర్య తీసుకోవాలని వారు సూచించారు. కొన్ని ఫ్యాక్టరీలు ఇప్పటికే అడ్‌హాక్ చెల్లింపులు జరిపివున్నాయి.

అదనపు ధరనుగూర్చి నిర్ణయించటానికి ప్రభుత్వం ఒకసంఘాన్ని నియమించింది. ఇది అన్ని పంచదార ఫ్యాక్టరీలనుండి సమాచారాన్ని సేకరించింది. ఈ సంఘం నిర్ణయానికి చాలారోజుల్లో ఎదురుచూస్తున్న విషయాన్ని ఈ ప్రతినిధులు మంత్రిదృష్టికి తెచ్చారు. ఫ్యాక్టరీలన్నీ చెఱకు ప్రతిపదికన కనీసధరను మణుగురు 2 లుగా నిర్ణయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దీనిని పంచదార ధరను పెంచకుండా 9.4 శాతం అంతకు తక్కువ పంచదార "రికవరీ"తో ముడిపెట్టాలని వారన్నారు. ముడి పంచదార ఉత్పత్తి చేయబడుతున్న ఫ్యాక్టరీలలో ముడి పంచదార "రికవరీ" ఆధారంగా చెఱకుధరను నిర్ణయించటానికి ఆదేశాలు నివ్వాలని వారు మంత్రిని కోరారు. ప్రభుత్వం ముడిపంచదార ఉత్పత్తిదార్లకు రాహితీలనిస్తున్నది. అందువల్ల చెఱకు ఉత్పత్తిదార్లకుకూడా అటువంటి రాహితీలు లభించాలని వారు విజ్ఞప్తిచేశారు.

మంత్రి ఈ విషయంలో ఇంకా ఆలస్యం జరిగినందుకు విస్మయాన్ని వెలిబుచ్చారు. కార్యం జరుగకుండా తగుచర్యలు తీసుకుంటామని ఆయన అమీయిచ్చారు.

శ్రీ ఎం. భావనాచారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పంచదార కార్మికుల సమాఖ్య (ప్రతినిధివర్గం నిన్న కార్మికమంత్రి శ్రీ సంజీవయ్యను కలుసుకుని పంచదార కార్మికులకు కార్మికుల రాష్ట్ర భీమాపథకాన్ని వర్తింపచేయాలని విజ్ఞప్తిచేశారు. బోనస్ కమీషన్ నివేదికను కొన్ని సవరణలతో ఆమోదించి, అమలుచేయాలని వారు తమ విజ్ఞప్తి పత్రంలో ప్రభుత్వాన్ని కోరారు. కనీసం 15 రోజుల వేతనాన్ని గరిష్టపరిమితి లేకుండాను బోనస్ యివ్వాలని, సీజన్‌లో పనిచేసే పంచదార కార్మికులకు శాశ్వతంగా పనిచేసే కార్మికునితో సమానంగా బోనస్ యివ్వాలనే సవరణతోను బోనస్ కమీషన్ సిఫార్సులను అమలుచేయాలని వారుకోరారు.

కుంభవృష్టిలో ఇల్లుకూలి గర్భిణీ స్త్రీ మృతి

బందరు, సెప్టెం 16: గతరాత్రి యిక్కడ ఉరుములు, మెరుపులతో కురిసిన కుంభవృష్టికి వాకిలిపుపాకిలోనే ఒక పెంకుటిల్లు కూలి ఏడుమాసాల గర్భిణి స్త్రీ శ్రీమతి తుళ్ళూరి నూతిమ్మమ్మ (25) మీద మూలం పడినందున అసువులు బాసింది. కొద్ది సేపటిలో ఆమె మరణించింది.

అనంతపురం, సెప్టెం 18: అనంతపురం జిల్లా సహకార కేంద్రబ్యాంకు అధ్యక్షుడుగా శ్రీ ఎ. బయారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. (స్వ. వి.)

ఆక్రమిత కాశ్మీర్‌లో చైనా సేన: మరికొంత ముందుకు వెళ్లిన సూచన

పాక్ మంత్రిచే రక్షణల తనిఖీ

శ్రీనగర్, సెప్టెంబరు 18 :

చైనాసేనలు హుంజా తమనుమనుదాటి పాక్ ఆక్రమిత కాశ్మీరు ప్రాంతంలో ప్రవేశించాయని ఆ సైన్యాలు స్కార్దూకు 80 మైళ్ళ దూరంలోఉన్న 'రెమో'ను చేరుకున్నాయని ఇక్కడ అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

కీలకస్థానమైన కారకోరం ప్రాంతంలోని దౌలత్ బేగ్ ఒల్డీనుండి భారతసైన్యాలను తాత్కాలికంగా ఉపసంహరించాక చైనా సైనికులు పాక్ ఆక్రమిత కాశ్మీరులో ప్రవేశించారని, ఇందుకు పాకిస్తాన్ రహస్యంగా అక్షేపణలు తెలియచేసిందని వీరు తెలియచేశారు.

చైనీయులు పాక్ ఆక్రమిత కాశ్మీరులో ఇంకా కొంత భాగాన్ని ఆక్రమించుకునే ఉద్దేశంతో 'హాలియా' కనుమనుండి 'హంజా' కు ఉత్తరంగాఉన్న యావత్తు ప్రాంతాన్ని ఆక్రమించుకోవటానికి సన్నాహపడుతున్నట్టు కనిపిస్తున్నది.

పాక్‌మంత్రి ఒకరు ఇటీవల నరిహద్దు ప్రాంతాలను సందర్శించి హుంజీ, స్కార్దూ ఉత్తర ప్రాంతంలోని ఇతర కీలకస్థానాల రక్షణ ఏర్పాట్లను అభిశీలనచేసినట్టు యుద్ధ విరమణ సరిహద్దులనుదాటి ఇక్కడకు చేరిన వార్తలు తెల్పుతున్నాయి. పాక్ ఆక్రమిత ప్రాంతంలో సింకియాంగ్–లిఖిత్ సరిహద్దు వెంబడిఉన్న రక్షణ స్థావరాలను పాకిస్తాన్ పటిష్టం చేసినట్లుకూడా తెలుస్తున్నది.

చైనా, పాక్ ప్రతినిధులు సమిష్టిగా నిర్వహిస్తున్న సరిహద్దు గుర్తింపుపని (కిందటి వెలవరకు అడ్డులేకుండా జరుగుతూ వచ్చిందని, కాని అది ఇప్పుడు హఠాత్తుగా ఆపివేయబడిందని తెలుస్తున్నది. 'వివాదగ్రస్తమై ఉన్న కొన్ని విషయాల'పై పాక్, చైనా ప్రభుత్వాలమధ్య సరికొత్త చర్చలు జరిగితేనేకాని ఇప్పుడిక ఈ పని ముందుకు సాగదని తెలుస్తున్నది. (ఐ. పి. ఐ.)

రాష్ట్రపతికి తెలుగులో కృశ్చేవ్ 'టోస్ట్'

మాస్కో, సెప్టెంబరు 17 : రష్యాధ్యక్షుడు మాతృభాషలో—అనగా తెలుగులో—స్నేహం అనే మాటను ఉపయోగించి, రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ స్నేహానికి, శాంతికి జయం అంటూ డా. రాధాకృష్ణన్‌తో 'టోస్ట్' కలిపారు.

భారత రాయబారి రాష్ట్రపతికి ఇచ్చిన విందులో మాట్లాడుతూ రష్యా అధ్యక్షుడు శ్రీ మికోయాన్ రష్యన్ భాషలోనికి అనువదితమైన తెల్గు గ్రంథాలను గూర్చి ప్రస్తావించి, రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ గారి మాతృభాషలో "ఫ్రెండ్‌షిప్" అనే మాటకు "స్నేహం" అని అర్థం అన్నారు.

ఆ వెంటనే రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ మామిడిపళ్ల రసంతో నిండివున్న గ్లాసును నట్టుకొని, నిలబడి, ఆ గ్లాసును డా. రాధాకృష్ణన్, శ్రీ మికోయాన్‌ల గ్లాసులకు తగిల్చి "స్నేహానికి" "శాంతికి" జయం అంటూ టోస్ట్ కలిపారు.

హైద్రాబాద్‌కు పాల సరఫరా

విజయవాడనుండి 12 వేల లీటర్లు

హైదరాబాద్, సెప్టెంబరు 18 : డిసెంబరునుంచి హైదరాబాద్‌కు విజయవాడనుండి 12 వేల లీటర్లదాకా పాలు రోజూ వస్తాయి. పామర్రు, హనుమాన్ జంక్షన్, గుడ్లవల్లేరు, వీరంకి లాకులలో పాలకేంద్రాలు వుంటాయి.

విజయవాడలో పాలకేంద్రం నిర్మాణము పూర్తి అయ్యేందుకు కొంతకాలం పట్టినా పామర్రు, హనుమాన్ జంక్షన్‌లలో యంత్రాలనుపెట్టి పాలను సేకరించి జంటనగరాలకు పాలను తీసుకొనిరానున్నట్లు ఆహార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి చెప్పారు.

ఇప్పుడు జంటనగరాలలో అరువేల లీటర్ల పాలు సరఫరా చేయబడుతున్నాయి. అల్లాగూడా వద్ద నిర్మించే పాల కర్మాగారము వచ్చే సంవత్సరం జూన్‌నాటికి పని ప్రారంభిస్తుంది. అప్పుడు 50 మైళ్ళ చుట్టుపట్లవుండే ప్రాంతాలనుంచి పాలు సేకరించబడుతాయి. అప్పటినుంచి జంటనగరాలలో పాలసరఫరా పరిస్థితి మెరుగుకాగలదు.

విదేశాంగనీతిపై రాజ్యసభ చర్చ

సెప్టెంబరు 22 న

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17. విదేశాంగ వ్యవహారాలపై సెప్టెంబరు 22 న రాజ్యసభలో చర్చ జరుగుతుంది. సెప్టెంబరు 28 వ లోక్‌సభలో ప్రారంభమౌతుంది.

నిజలింగప్ప పై విచారణ

ఇతరమంత్రులపైకూడాజరుగుతుందని నందా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18: మైసూర్ ముఖ్యమంత్రిపైన తోటిమంత్రులలో కొందరిపైగా చెయ్యబడిన ఆరోపణలు పరిశీలనలో కలవని, మరికొంతదర్యాప్తుకానిమరే రకమైన చర్యకాని అవసరమని తోచినట్లయితే అవి తప్పక జరగగలవని దేశవ్యవహారాలమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

మైసూర్ ఎం. ఎల్. ఎ, లు కొందరు రాష్ట్రమంత్రులపై చేసిన ఆరోపణలను ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకు సమాధానాలు, వ్యాఖ్యలు నిమిత్తం పంపినట్లు శ్రీ నందా, శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు జవాబిస్తూ వెల్లడించారు. ముఖ్యమంత్రే ఈవ్యవహారం చూడదలచానని అనుకుంటానే చెప్పివున్నారన్నారు.

శ్రీ పి. కుమారన్ ఈ ఆరోపణలన్నీ మైసూర్‌లోను, మరికొన్నిచోట్ల వదే వదే చర్చించి వున్నారు. అంచేత వెంటనే విచారణ సంఘం నియమించడం మంచిదికాదా?

శ్రీనందా: ప్రతిదానినీ సమయమూ సందర్భమూ అంటూ వున్నాయి. ప్రస్తుతం దర్యాప్తులు సాగుతున్నవి.

ఎమ్. ఎల్. ఏల ఆరోపణల వివరం బైటపెట్టడం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా అభిలషణీయంకాదని ఉపమంత్రి శ్రీ జైశుఖ్‌లాల్ హాథీ ఇంతకుముందు తెలియజేశారు.

అవినీతి అధికార దుర్వినియోగం మొదలైన వాటికి సంబంధించిన ఆరోపణలు అవి అని శ్రీమతి. శ్రీనాజ్‌పాయ్, శ్రీ బి. డి. దేశాయ్ ప్రశ్నించారు.

మద్రాసు, సెప్టెంబరు 16 : ఎంప్లాయిమెంటు నోటీసు నెం. 8/64/7/27 మేరకు రైల్వే ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంచుకునే నిమిత్తము దక్షిణ భారత్ అంతటా వివిధ కేంద్రాలలో మద్రాసు రైల్వే సర్వీసు కమీషన్‌వారు ఈనెల 27 వ తేదీన వ్రాత పరీక్షలను జరుపుతారు.

అవిశ్వాస తీర్మానంఓటమి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: శాస్త్రి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తెచ్చిన అవిశ్వాస తీర్మానం ఓడిపోయింది.

తీర్మానానికి అనుకూలంగా 50 ఓట్లు, ప్రతికూలంగా 307 ఓట్లు పడ్డాయి.

13 మంది సభ్యులు ఓటు చేయలేదు.

ఓటింగుఫలితం ప్రకటించబడగానే కాంగ్రెస్‌పక్షం సభ్యులు పెద్దగా హర్షధ్వానాలు చేశారు.

పాఠశాలలు: పనిరోజులు

ఉపాధ్యాయుల నిరసన

హైదరాబాద్, సెప్టెంబర్ 17: పాఠశాలల్లో పనిరోజుల హెచ్చింపు సమస్యలకు పరిష్కార మార్గము గాదనీ, అసలు కీలకము మరొకచోట వున్నదని పాఠశాలల పనిరోజులను 200 నుంచి 220 కి హెచ్చింపును సమర్థిస్తూ విద్యాశాఖ డైరెక్టరుచేసిన ప్రకటనపై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఒక ప్రకటన చేశారు.

రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్ కార్యదర్శి శ్రీ ఆనందరావుతోట, ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. రామకృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమితి కార్యదర్శి శ్రీ సి. శ్రీరామమూర్తి తెలంగాణా సర్వోన్నత పాఠశాల ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ కే. వి. అయ్యర్ కలిసివేసిన ప్రకటనలో ఉపాధ్యాయుల ఆక్షేపణ వ్యవధి చాలదనీ గాదనీ సిలబస్‌లో మురూర్చి అనీ తెలియజేశారు.

"పాఠ్యక్రమంలో లోపాలు పనిరోజులను హెచ్చించి సందువలన తీరవు. (వస్తుతము పాఠశాలలో పరిపాలనా సంబంధమైన అలస్యాల ఫలితముగా ఆగస్టు 1 కి గాని పాఠాలు ప్రారంభము గావడములేదు. ఈ ఆలస్యాలను నివారించి సరిగా జూలై 1 నుండి పాఠాలు ప్రారంభించుటకు వీలుకలిగింద ప్రతిపాదనలు చేసివున్నాము. వానిని అమలుజరిపితే ఒకనెల వృథాగాకుండా చేయవచ్చును" అని సమష్టి ప్రకటనలో చెప్పారు.

1965 లో కొత్తరకం రైస్‌మిల్లులో ఉత్పత్తి

—సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: విదేశాలనుంచి తెప్పిస్తున్న కొత్తరకం రైస్‌మిల్లులు ఆరింటిలోను 1965 నుంచి ఉత్పత్తి ప్రారంభం కాగలదని, ఈ మిల్లులు ప్రభుత్వరంగంలో నో, సహకారంగంలోనో పనిచేస్తాయని ఇచ్చట జరిగిన ఆహార వ్యవసాయశాఖ తాలూకు సంప్రదింపులలో సంఘంలో వెల్లడి చేయబడింది.

ఈ సలహాసంఘం సమావేశం నిన్న కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతను జరిగింది. రైసుమిళ్లలను అన్నింటిని జాతీయంచేసే ఉద్దేశం ఇప్పుడు ప్రభుత్వానికి లేదని, ఈ మిల్లులన్నీ పాతకాలపు మిల్లులనిగూడా ఈ సమావేశంలో తెలుపబడింది.

ఇప్పుడు తెప్పిస్తున్న కొత్తరకం రైసు మిల్లులు అరున్నూ, ఎట్లా పనిచేస్తాయో చూచుకొన్న అనంతరం, అటువంటి మిల్లులను దేశంలో ఉత్పత్తి చేసేందుకు దేశంలోని పారిశ్రామికులకు ప్రోత్సాహం ఇవ్వబడుతుందని, నాల్గవ ప్రణాళిక కాలంలోను అటువంటి మిల్లుల ఉత్పత్తికి ప్రోత్సాహం ఇవ్వబడవచ్చునని కూడా ఈ సమావేశంలో పేర్కొనబడింది.

ప్రభుత్వరంగంలోను, సహకార రంగంలోను కొత్తరకం మిల్లులు ఎక్కువ స్థాపించబడతాయని, ధాన్యాన్ని అడటంలో ఈ విధంగా ఈ రెండురంగాలు ప్రాధాన్యం వహిస్తాయనిగూడా ఈ సందర్భంలో తెలియజేయబడింది.

ఈ లోగా కొత్త రైస్‌మిల్లుల స్థాపన విషయంలో సహకారరంగంవారిని ప్రోత్సహించవలసిందిగా రాష్ట్రాలకు ఆదేశాలు పంపబడినట్లు తెలుస్తున్నది.

పాక్ అధ్యక్షపదవికి ఎన్నికలలో అయూబ్‌తో పతిమా పోటీ

ప్రతిపక్షాల అభ్యర్థనకు జిన్నా సహోదరి అంగీకారం

కరాచీ, సెప్టెంబరు 18:

వచ్చేమార్చిలో శ్రీ అయూబ్‌ఖాన్‌కు పోటీగా అధ్యక్షపదవికి అభ్యర్థిగా నిలబడటానికి మిస్‌ఫతిమా జిన్నా నిన్న రాత్రి అంగీకరించారు. ప్రతిపక్ష నాయకులు పత్రికా ప్రతినిధులకు చదివి వినిపించిన ఒక ప్రకటనలో ఈ విషయం విదితం చేయబడింది.

కౌన్సిల్ ముస్లింలీగ్, అవామీలీగ్, నేషనల్ అవామీపార్టీ, నిజామి–ఈ–ఇస్లాం పార్టీలలో గూడిన సమష్టి ప్రతిపక్షం అధ్యక్ష ఎన్నికలకు అభ్యర్థిగా నిలబడటానికి అంగీకరించవలసిందిగా మిస్ ఫతిమాజిన్నాను కోరివున్నది.

ప్రజలకు సేవచేయటానికిగాను దీనికు అంగీకరిస్తున్నామని మిస్ జిన్నా స్వయంగా పత్రికాప్రతినిధులకు తెలియజేశారు. ఈమె వయస్సు 70 సంవత్సరాలు. పాక్ అవతరణోద్యమం అంతటా మిస్ జిన్నా తన సోదరుడు మహమ్మద్‌అలీ జిన్నాలో సన్నిహితంగా కలిసి పనిచేసినప్పటికి పాక్ అవతరించిన ఈ 17 సంవత్సరాలలోనూ ఆమె పాక్ రాజకీయవ్యక్తులు నేటితోనూ సన్నిహితసంబంధం పెట్టుకోలేదు.

శ్రీ అయూబ్‌ఖాన్‌కు ఆమె తీవ్రమైన ప్రత్యర్థిగా నిలబడగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

వర్గప్రకటనలు

కావలెను

మా 'ఇనిస్ట్రూమెంట్స్'లో 'క్లర్క్స్' గానివేయుటకు మెట్రిక్‌లేషన్ పాసైన, తక్కువ స్థాయిన విద్యార్థి, విద్యార్థినులు కావలెను. వివరములకు: Gayatri Art Institute, Hyderabad-6

కావలెను

నెలకు 120 రూ॥ నుండి 220 రూ॥ జీతములుపై ఒబిషాను ఆపరేటర్లుగను, ఒబిగ్రాఫ్స్‌లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, అసిస్టెంట్‌స్టేషనుమాస్టర్లుగను, P.U.C. H.S.C: S.S.L.C: and Matric Passed or failed (boys & girls) కలిగి పాండులటులకావలెను. 1రు. M.O పంపి ప్రాస్పెక్టస్‌అప్లికేషన్ పారంపంపబడును. Principal B.I & T.T. College, Brodipet, Guntur-2. (Regd. by Govt.

అందరకు తెలియచేయునదేమనగా! పైనాంగు నమ్మకాలు స్టాటు ప్రకటింగ్ క్లర్కు లేషన్ లైసెన్సు గలిగి దిగుమతి చేయబడినవి కమర్షియల్ డెవిడిగర్, బేగం బజారు, హైదరాబాద్‌లో, యివ్వబడుచున్నవి.

1 కిలో (రాయులు)	6-40
1 కిలో ధర (వగులకొట్టనవి)	6-50

తలకు పక కిలోనుండి పంత కిలోలుమాత్రమే. 27-8-64 నుండి యివ్వబడుచున్నవి.

ఎం. వెంకటేశ్వర్లు, శక్రటరీ, ఆంధ్రప్రదేశ్ స్పైస్‌డీలర్సుఅసోసియేషన్

రబ్బరు స్టాంపులు

ఆఫీసులకు, వ్యాపారస్తులకు కావలసిన రబ్బరు స్టాంపులను తయారుచేసి సకాలంలో పంపబడును. వేడే మీ ఆర్డర్లును పంపండి. విజయ్ ప్రింటర్సు, గుంతకల్లు (ఎ. పి.)

కృష్ణవేణి థియేటర్ (ఫోన్: 42151)
(టి. నగర్, బస్ టెర్మినస్ యెదుట)
తేదీ 18-9-64 శుక్రవారం నుండి
రోజూ మ॥ 3-15; సా॥ 6-30; రా॥ 9-30
"Last Days Of Gomorrah" (ఇంగ్లీషు)
ఆదివారం తేదీ 20-9-64 ఉ॥ 10 గంటలకు
'చిన్నమ్మకథ' (తెలుగు)

ధర్మవరం మునిసిపాలిటీ
టెండరు నోటీసు

క్రింది వివరములు ఇచ్చిన ప్రకారము సుద్దులు సరఫరాచేయుటకు సీలువేసిన టెండరులు మునిసిపల్ ఆఫీసు, ధర్మవరములో తేది 30-9-64 సా॥ 4 గంటలవరకు క్రింద సంతకముచేయబడిన వారికే తీసుకొనబడును.

కాకీడిల్లు	...	108 నమూనాలు
కాకీమేటీ	...	144 ,,
నల్లనిఫాయగలజేసితయ్యారుసుద్దు		22 ,,
40 × 20 కొంటే చేసిన పిటెలు		22

వేర్వేరు సైజులలో నెప్పుడు కొంతకాలములోపిడ్డపుల బదులు 39 జతలు

టెండరు పంపకద్దేశించిన టెండరుదారులు టెండరుదాఖలుచేయుటకుముందు మునిసిపల్ ట్రెజరీలో రు.50/- డిపాజిట్‌కట్టుగానాగి తేదీ మునియార్ రుగానాగి కట్టవలెను. టెండరు యొక్క కండిషనులు మునిసిపల్ ఆఫీసునుండి యే పనిచేయు రోజునందుగాని ఉచితముగా పొందవచ్చును. టెండరులు ఆదేదినమున సాయంత్రము 4-30 గంటలకు తెరువబడును.

ఎం. సుబ్బారావు,
కమీషనర్ ఇన్ ఛార్జ్,
ధర్మవరం మునిసిపాలిటీ.

ధర్మవరం, 14-9-64

వ. నెం.	పనివివరము	ఎస్టిమేటు రు.	ధరావత్తు రు.
1.	కొత్తపేట లైట్‌నుండి మెయిన్ డ్రెయిన్ కలియువరకు పక్కా డ్రెయిన్ కట్టించుట	1000/-	50-00
2.	పాత C. C. రోడ్డు అనగా అబ్దుల్ నూలిక్ యింటి నుండి జండాలర్గువరకు అనగా మీరాసాహెబ్ వీధి జంక్షను వరకు C. C. రోడ్డు వేయుట	2450/-	122-50
3.	కొత్తపేటలో మమ్మదరనూల్ షెడ్‌దగ్గర బెడ్‌డాంకట్టుట	1650/-	82-50
4.	మూతం రామచంద్రయ్య అంగడినుండి టెండరువందల అడుగుల పొడవున బెడ్‌డామువరకు C. C. స్లాబ్ వేయుట	3650/-	182-50
5.	చిట్యాలవాండ్ల బావినుండి చాకలి అచ్చమ్మ యింటివరకు బండమరువు	1200/-	60-00

మరియు క్రిందకమువరచిన పనులకుకూడా 21-9-64 తేది సా॥ 4 గంటలవరకు సీలువేయబడిన రీటెండర్లు కోరబడుచున్నవి. రీ టెండరుదారు లెవరైనా అయా పనుల కెదురుగా కనుబరిచిన ధరావత్తు చెల్లించి రీ టెండర్లు యిచ్చుకొనవచ్చును. అదేదినము 4½ గంటలకు తెరువబడును.

వ. నెం.	పనివివరము	ఎస్టిమేటు రు.	ధరావత్తు రు.
1.	మెయిన్‌రోడ్డునుండి వెన్నా రామకృష్ణారెడ్డి యింటి మీదుగా జండాఆరుగువరకుగల రస్తా C.C. రోడ్డువేయుట	7700/-	385-00
2.	చల్లా సాంబిరెడ్డి యింటినుండి రెడ్డిగారి రచ్చకట్టవరకు C. C. రోడ్డువేయుట	3500/-	175-00
3.	రెడ్డిగారి బావినుండి మెయిన్‌రోడ్డు వరకు C.C.రోడ్డు వేయుట	2100/-	105-00

ఆత్మకూరు, 13-9-64 } (సం) కె. సివయ్య చౌదరి, కార్యనిర్వహణాధికారి.

దొనకొండ (R.S.) పంచాయితీ - టెండరునోటీసు

పై పంచాయితీకి యీ దిగువ నుదహరించిన పరికరములు సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు తేది 25-9-64 సా॥ 3 గంటలకు పంచాయితీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారి అధికారము పొందినవారిచేగాని స్వీకరించబడి, అదే రోజు సా॥ 3-30 గంటలకు తెరువబడును. టెండరుతోబాటు క్రింద నుదహరించిన విధంగా ధరావత్తు 2-00 గంటలలోపల చెల్లించవలెను. సకాలములో రాని టెండరు గాని, ధరావత్తు రాని టెండరు గాని అంగీకరించబడదు. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	సామానుల వివరము	నమూనా చేయవలసిన సామానుల నెంబరు	డిపాజిట్టు రు.
I.	EFAR వ్యాంగింగ్ డోప్ పెట్రోమాక్సు లైట్టు, స్పేయిర్ పార్టులు జర్మన్ గలవిగానుండుట.	400C.P. 10	80
II.	15' పొడవు 20" వలయుగుల సిరిమాను కొయ్యతో చేయబడిన స్తంభములు – ఇనుప వైరు – గాడ్జీజి తాళము – పుల్లిబిగించి – అన్ని సామగ్రితో సిద్ధము చేసి యిచ్చుట ...	10	20
III.	చేతితో లాగబడు మైల బండి – కొయ్య చక్రములు గలది ఏగి కర్ర 6'×3' సైజు బాడి జంకు లేకులతో తయారుచేసి ఇచ్చుట.	1	20
IV.	(a) ఆఫీసు టేబిలు 4'×2½'×2½' సైజు రెండు డ్రాయరులు గలిగి టీకు వుడ్డుతో తయారుచేసి యిచ్చుట ...	1	(a నుండి h వరకు ధరావత్తు)
	(b) ఆఫీసు టేబిలు 3½'×2½'×2½' బక్క చక్కి రెండు డ్రాయరులు గలిగి టీకు వుడ్డుతో తయారుచేసి యిచ్చుట.	1	
	(c) ఆఫీసు కుర్చీలు టీకు వుడ్డుతో తయారు చేసి యిచ్చుట ...	4	
	(d) పెద్దు బెంచిలు 6'×1½'×1½' సైజు గలిగి టీకు వుడ్డుతో తయారు చేసి యిచ్చుట. ...	2	
	(e) పిన్న బెంచీలు 3'×1½'×1' సైజు గలిగి టీకువుడ్డుతో తయారుచేసిఇచ్చుట	4	30
	(f) రికార్డుపెట్టెలు 2½'×2'×2½' సైజు గలిగి టీకు వుడ్డుతో తయారు చేసి యిచ్చుట ...	2	
	(g) స్టూలు టీకు వుడ్డుతో తయారు చేసి యిచ్చుట. ...	4	
	(h) పేపరు టబ్బులు టీకు వుడ్డుతో తయారు చేసి యిచ్చుట. ...	2	
V.	1964-65 వ సంవత్సరమునకు సరిపోవు కిరసనాయిలు–అగ్గిపెట్టెలు సప్లయిచేయుట		30

(N. B. :– పై నూచించిన వస్తువులకు నమిష్టిగా గాని, వ్యష్టిగా గాని టెండర్లు పెట్టుకొనవచ్చును. ఏ కారణము చూపకుండా పంచాయితీ వారు టెండరు నైనా విరాకరించవచ్చు.)

గ్రామ పంచాయితీ ఆఫీసు, దొనకొండ (R.S.) వెల్దుర్తిజిల్లా } (సం) S. వెంకటాచలం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పెదనందిడుపాకాల్వ రైతుల మహాసభ

ఆహ్వానసంఘం ఏర్పాటు

గుంటూరు, సెప్టెంబరు 14 : పెదనందిపాడు కాల్వ పనిని వెంటనే ప్రారంభించడానికి వీలుగా రైతులు ముందుగా చెప్పించుటకు అభివృద్ధి పనుల ఎమర్జెన్సీగా పర్యవేక్షణ దానికోసం ఆల్లలో రైతు సమావేశ జరపి లక్ష సమీపాలు 25 గ్రామాలకు చెందిన 200 మంది రైతులు భారీ సమావేశమై తీర్మానించారు.

ఈ సమావేశానికి శ్రీ ఆమ్మా రంగారెడ్డిగారు అధ్యక్షత వహించారు. రెండుకోట్ల రూపాయలు ఇచ్చు బాగా ఈ ప్రాజెక్టు పనిని వెంటనే ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే రైతులు ఆ పనిని పూర్తిలో చెప్పించుటకు అభివృద్ధి పనులు ఇప్పుడే చెప్పించుటకు ఉంటుందన్నారు. గుంటూరు, కృష్ణా జిల్లాలలో 75,000 ఎకరాలకు లాభిస్తే ఈ పథకం అనుకూలం అని పూర్తి అవుతుంది అప్పుడు ఇచ్చివానికి రాష్ట్ర సమీకార భూమి తగిలా జ్యాంపేలాగ సిద్ధంగా ఉన్నారిచ్చారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నారాయణ రెడ్డి, పార్లమెంటు సభ్యులు, శ్రీ వి. సి. కేశవరావు ప్రసంగించిన తర్వాత శ్రీ నారాయణ రెడ్డిగారు అధ్యక్షులుగాను శ్రీయుతులు తమ్మా రంగారెడ్డి, ఎం. నారాయణగారు ఉపాధ్యక్షులుగాను శ్రీ కె. సీతారామయ్య కార్యదర్శిగాను శ్రీ వి. వెంకటరావు కోశాధికారిగాను సమావేశ ఏర్పాట్ల సంఘం నియమించారు.

ఎరువుల సప్లయిలోపం

గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గం శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షతను సమావేశమై జిల్లా సహకార మార్కెటింగ్ సంఘంవారు రసాయనిక ఎరువుల సప్లయి సక్రమంగా చేయుటలేదు. కనక కార్య నిర్వాహక వర్గాన్ని రద్దుచేసి, కొత్త ఎన్నికలు జరపవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దౌకదుకాణాలకు నియ్యం సప్లయి దగ్గర టోకు వర్తకులనుంచి జరగాలని, రవాణా ఖర్చులు మనస్సులో ఉంచుకొని వారు అమ్మవలసిన ధర నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు ఎ. ఐ. సి. సి. సమావేశాలకు 500మంది స్వచ్ఛంద సేవకులను నిర్ణయించాలని నిర్ణయించారు. (స్వ. వి.)

న్యాయవాదులకు ముఖ్యమంత్రి సలహా

మద్రాస్, సెప్టెం 17: ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం నేడు వన్నులు, కంపెనీలకు సంబంధించిన న్యాయశాస్త్రమువట్ల శ్రద్ధవహించవలసిందిగా న్యాయవాదులకు సలహా ఇచ్చారు. హైకోర్టులో నూతనన్యాయశాస్త్ర పట్టభద్రుల సమావేశములో మాట్లాడుతూ ఇప్పుడు వాణిజ్యసన్నుల శాసనాలను ప్రత్యేకించి చదివితే ఎక్కువ ప్రయోజనకరముగా వుండగలదని, స్వాతంత్ర్యము వచ్చిన తరువాత న్యాయవాదులకు అవకాశాలు ఎక్కువ అయ్యాయని అయన చెప్పారు. సభకు అడ్వకేట్ జనరల్ శ్రీ యన్. కృష్ణస్వామిరెడ్డి అధ్యక్షతవహించారు. ప్రారంభములో శ్రీ యం. ఎ. లతీఫ్ స్వాగతము చెప్పారు. శ్రీ సి. జి. మార్తాండన్ వందన సమర్పణ చేశారు.

అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు
టెండరు నోటీసు

No. AA1/1645/58 Dt. 19-9-64

మెరైన్ బైయోలజి భవనము కు త్రిస్థాయి కల్ నిర్మాణము చేయుటకి సీలు వేయబడిన టెండర్లు రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారిచే 28-9-64 తేదీ సా॥ 4 గంటలవరకు తీసుకొనబడును. షెడ్యూళ్లు, స్పెసిఫికేషనులకు, వాని ఖరీదు కైరు. 4/-తో పాటు రిజిస్ట్రారువారికి దరఖాస్తు పంపి పొందవచ్చును.

ఎ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంట్‌రిజిస్ట్రార్ (అకౌంట్సు),
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

అంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు.
టెండరు నోటీసు

No. AA2/4659/64తేది/8-9-64

పై పాన్సర్‌లగారి లాడ్జి ఆవరణలోని ఇప్పటికే కంకరరోడ్డుకు బదులుగాటార్ షాండ్ మాకడమ్ రోడ్డు వేయుటకు సీలువేయబడిన టెండర్లు రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారిచే 28-9-64 తేదీ సా॥ 4 గంటలవరకు కోరబడుచున్నవి. షెడ్యూళ్ళు, మరియు స్పెసిఫికేషనులకు వాని ఖరీదుకు రు. 2/- చెల్లిస్తూ రిజిస్ట్రారువారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

ఎ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంటు రిజిస్ట్రారు. (అకౌంట్సు)
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు

టెండరు నోటీసు

కంభం పంచాయితీ

కర్నూలుజిల్లా, కంభంపంచాయితీకి, క్రింద పనులకదిన అయిటముల రేట్లు, 30-9-64 న తేది సాయంత్రము 3 గంటలలోపుగా క్రింద సంతకముచేసినవారికి చేరులాగున సీల్డు టెండరు పంపవలెను. అదేరోజు సాయంత్రము నాలుగుగంటలకు వాజరైన టెండర్లు సమక్షమున తెరువబడును. మిగత వివరములు పంచాయితీ ఆఫీసునందు పనివేయువేళల తెలియవచగును.

1. ఇనుప బీర్వా (అల్మారా) 1 కి సైజు వివరములతో డిపాజిట్టు రు. 100/-
2. ఇనుప కుర్చీ 1 కి సైజు వివరములతో డిపాజిట్టు రు. 50/-

సప్లయి FOR కంభం పంచాయితీఆఫీసు

కంభం 15-9-64 } (సం) టి. మల్లారెడ్డి, కార్యనిర్వాహణాధికారి.

విద్యుచ్ఛక్తి: మంచినీరు

రాజధానిలో సప్లయికి భంగం లేదు

హైదరాబాద్, సెప్టెంబర్ 17: విద్యుచ్ఛక్తి, వాటర్ వర్క్సు, పి. డబ్ల్యు. డి. కార్యాలాలకు చెందిన నాలుగు వేలమంది మజ్దూర్ సంఘానికి చెందిన కార్మికులు మూడవరోజు నేడుకూడా సమ్మెను కొనసాగించారు. అయినా విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా మామూలుగానే వుంది.

పెన్షు కరవుభత్యమును వెనుకటినుంచి ఇప్పించాలని కార్మికులు కోరుతున్నారు.

కమ్యూనిస్టు అధీన యూనియనులు సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతమునుండి, ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయం కార్మికులతో పెద్ద సమావేశము జరిపారు.

సమ్మె చేసున్న కార్మిక సంఘాల అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ అనుమతితో ముఖ్యమంత్రి మధ్యవర్తిత్వానికి తాను అంగీకరించినట్టు హైదరాబాద్ మజ్దూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్ బి. గిరి పత్రికా ప్రతినిధులతో చెప్పారు. అయితే సమ్మె సందర్భమున అరెస్టుచేయబడిన శ్రీ సింగ్‌ను, ఇతర నాయకులను ముందు విడుదల చేయాలన్నారు.

రాష్ట్రప్రభుత్వము దేశరక్షణ నిబంధనలను న్యాయమైన సమ్మెలను నిర్వీర్యము చేయడానికి వినియోగిస్తున్నట్లు దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ నందాకు విన్నవించనున్నట్లు శ్రీ గిరి చెప్పారు.

పరిశ్రమకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్: సెప్టెంబర్ 17: నిర్మల్‌లోని పటాకాల స్పిన్నింగ్ మిల్లుకు రు 77,223 లతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు ఎక్జిక్యూటివ్‌ఇంజినీరు, ఫీడ్ ఇంజినీరు అనుమతించారు.

ఆల్లాపూర్ ప్రాజక్టు

హైదరాబాద్, సెప్టెంబరు 17: తాండూరుతాలూకాలో అల్లాపూర్ ప్రాజక్టు నిర్మాణమునకుగాను ప్రత్యక్షపరోక్ష ఖర్చుల క్రింద రు 8,32,000 ల అంచనాలను ప్రభుత్వము ఆమోదించింది.

మతసంస్థల కౌలు నిబంధనల సవరణ

హైదరాబాద్, సెప్టెంబరు 17: మత సంస్థలకు చెందిన భూములకౌలు పరిమితి సాధారణముగాఅరుసంవత్సరాలు వుండాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మతసంస్థల భూములకౌలుకు సంబంధించిన నిబంధనలను సవరించబడింది. ఆర్డినెన్సు, సూచనలను పంపుటకు 15 రోజుల వ్యవధి ఇచ్చారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయానికి స్థలసేకరణ

హైదరాబాద్, సెప్టెంబరు 17: వ్యవసాయ విశ్వవిద్యాలయానికి భవనము లను నిర్మించేనిమిత్తము రంగారెడ్డిజిల్లాలో ఇయ్యి యకరాలస్థలమును సేకరించాలని, ప్రభుత్వము నిర్ణయించింది.

వెల్దుర్తిజిల్లా పరిషత్తు అధ్యక్షులుగా ఎన్నికఅయిన శ్రీ యస్. సంజీవరెడ్డిగారికి (పూలమాలతో వున్నవారు), శ్రీ రెడ్డి సుబ్బారెడ్డిగారు (ఎడమనుంచి మొదటివారు) విందుచేసిన సందర్భంలో తీసిన చిత్రం. చక్కని పున్నవారు శ్రీ ఆచెం సంజీవరెడ్డిగారు.

శ్రీ టి. కే. వి. ఎస్ మదర్శనాచార్య. శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కళాశాల (తిరుపతి) కొత్త ప్రిన్సిపాల్‌గా నియమితులైనారు.

సంయుక్త సంఘానికి ప్రెస్ కౌన్సిల్ బిల్లు

రాజ్యసభ సమ్మతి: పత్రికలపై గుత్త ఆధిపత్య నిరోధం: మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15: పత్రికాస్వేచ్ఛను కాపాడడానికి దేశంలో వార్తాపత్రికల ప్రమాణాలను మెరుగుపరచడానికి వీలు కలిగించేనిమిత్తం ఉద్దేశించబడిన ప్రెస్‌కౌన్సిల్ బిలును పార్లమెంటు సంయుక్త సంఘానికి నివేదించడానికి రాజ్యసభ నేడు అంగీకరించింది.

బడు లోజులపాటు జరిగిన చర్చకు లేడియో—సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ సత్యనారాయణ్ సమాధానమిస్తూ, తప్పుదోవపోయే సంపాదకులను, పత్రికా రచయితలను ఈ బిల్లు సరిదిద్దుతుందని ఆవిధంగా రాజ్యాంగం ఇచ్చిన పత్రికాస్వేచ్ఛ దుర్వినియోగం కాకుండా చూస్తుందని చెప్పారు. ఇంకా ఇలా అన్నారు:

"స్వాతంత్ర్యానికిముందు ఏడవ కూడా పత్రికలు ప్రశంసించదగిన సేవ చేశాయి. కాని వైద్య న్యాయవాద, వృత్తులలో వలెనే ఈ జర్నలిస్టుల కూటమిలో కూడా కొందరు తప్పుడు సంతానం అనువరించడం చూస్తున్నాం. ఈ ధోరణిని ఒక స్వతంత్ర సంస్థయే నిరోధించగలగాలి. ఉన్నత ప్రమాణాలను కాపాడటానికి, సృష్టించడానికి ప్రభుత్వానికి బదులు ఆ సంస్థకే అధికారి లివ్వాలి."

"చర్చలో పలువురు సభ్యులు చేసిన పలువురు సూచనలను ఈ సంయుక్త సంఘం శ్రద్ధగా పరిశీలించగలదు. బిల్లు అంశాలపై ఒక వప్పందం కుదిరి అది దేశంలోని పత్రికలకు మార్గదర్శి కాగలదు. ఈ కౌన్సిల్‌కు చట్టరీత్యా ప్రసాదించబడే అధికారాలు సక్రమమయినవే. ఇవి ప్రాథమికమైనవి. బిల్లు ప్రకారం కౌన్సిల్ ఎవరినయినా మందలిస్తే అవతలివారు చెప్పేది కూడా వినితీరాలి. ఆ రక్షణ ఉన్నది. జర్నలిస్టులు చెడగొట్టే ప్రభావం కలిగి ఉన్నారని, వారు సమ్మారానివారని, సభలో ఒకరు వెలిబుచ్చిన అభిప్రాయాలను నేను అంగీకరించను. బహుశః ఎవరినో కొద్దిమందిని దృష్టిలో ఉంచుకుని అలా అనడం జరిగిందని భావిస్తాను. అందరినీ ఒకేవిధంగా భావించరాదు. స్థూలంగాచూస్తే పత్రికలు బాగానే వ్యవహరిస్తున్నాయి. ముఖ్యంగా అత్యవసర పరిస్థితిలో విలేఖరులు, సంపాదకులు, రిపోర్టర్లు, ఏ భాషకు చెందిన పత్రిక లాలాకు అయినా, చాలా ప్రశంసనీయంగా పని చేశారు. ప్రభుత్వానికి అండగా నిలబడ్డారు. పత్రికల ప్రమాణం ఉన్నతమైనది. మన పత్రికల సంపాదకీయాలను, న్యాయాలను, వివిధాలను, విదేశాలలో కూడా చెక్కు సందర్భాలలో ఉదహరించడం జరుగుతున్నది."

"ఇక గుత్తాధిపత్యం సంగతి. దీనికి సరయిన విరుగుడును బిల్లులోని 12 వ క్లాజు సూచిస్తున్నది. పైగా గుత్త హక్కులకు విషయాల సంఘం బారీ చేసిన సన్నివేశాలలో కూడా పత్రికా పరిక్రమను చేర్చుతున్నారు."

"కౌన్సిల్ చెయిర్మన్ సభ్యుల సదుపాయానికి ఎన్నిక చేయడంలో రాజ్యసభ, లోకసభ సభ్యులతులు తమ లయిన్నట్టుగా చెప్పుకుంటారు. భారత ప్రధాన న్యాయమూర్తి అంగీకరించారు. వర్కింగ్ జర్నలిస్టుల, పత్రికా విషయాల సలహా సంఘం ఆమోదం ఇందుకు లభించింది."

"ప్రెస్ కౌన్సిల్ తన నిబంధనలను, జర్నలిస్టులతో వ్యవహరించే పద్ధతులను స్వయంగా రూపొందించుకుంటుంది. పత్రికలు ఎవరివీ, పేటివి, అభ్యర్థిపాలు చేయకుండా బిల్లులో తగు కట్టుదిట్టాలను సవరణ రూపంలో ప్రభుత్వం చేస్తుంది. సుప్రీంకోర్టుకు అప్పీలుచేసే హక్కు ఉండరాదని ప్రభుత్వ అభిప్రాయం. అయినా సంయుక్త సంఘం అభిప్రాయం ఏమిటో నేనే చూద్దాం."

చర్చలో శ్రీ దయాభాయి పటేల్ ప్రభుత్వం పత్రికలను శాసించగలదన్న భయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని సమర్థించే పత్రికలకే న్యూస్‌ప్రింటు దొరుకుతోందని శ్రీ అబ్దుల్ ఘనిదార్ ఫిర్యాదు చేశారు. కౌన్సిల్‌కు చట్టరీత్యా సట్టి అధికారాలు ఇవ్వరాదని శ్రీ పి. ఎల్. కపూర్ సూచించారు. విలేఖరులు తాము సేకరించిన వార్తలను అధారాలు బయట పెట్టాలని కోరే నిబంధన పట్ల శ్రీ జగన్‌నాథరావు వ్యతిరేకత వెల్లడించారు.

సౌదీ అరేబియా అరబ్ రిపబ్లిక్‌ల ప్రకటన

కైరో, సెప్టెంబరు 15: యెమెన్‌లో జరుగుతున్న కిరాతక పర్యవసాన మయి ముట్టడి చర్యలకు ప్రయత్నిస్తామని సౌదీ అరేబియా సంయుక్త అరబ్ రిపబ్లిక్ నిన్న రాత్రి బహిరంగ ప్రకటన చేశాయి.

అలెగ్జాండ్రియాలో సౌదీ అరేబియా సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతినిధులు—ఎమీర్ ఫైసల్ అధ్యక్షుడు నాసర్ తమ చర్చల అనంతరం ఈ ప్రకటన చేశారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, సెప్టెంబరు 20

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 సంకీర్తనం 7-30 అమరవాణి 7-45 వి. ఎ. మహిళలకు: సితార్ 8-15 లలిత సంగీతం 8-30 నుంచి శ్రోతలకు 9-00 వాతావరణ సూచన 9-30 కన్నడ శ్రోతలకు 10-00 సంగీత కార్యక్రమము (హిందీ).

మ. 12-30 చిత్రగీతి 1-00 రంగవల్లి 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన 2-10 ఉ. వా. 2-20 బాల వినోదం 3-00 యువజనుల కార్యక్రమము.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (సాం. వా. 6-15 వస్తుతాంశం 6-20 బి ఎలె 7-15 బి ఎలె 7-30 నగరవాణి 8-00 అం. కార్యక్రమం 8-10 నిరాశ సంగీతం 8-15 చిత్రసీమ 8-45 ప్రసంగము (ఉర్దూ) 8-55 అం. ప్రసంగము 9-15 ఉ. వా. 9-30 వి. ఎ. మహిళలకు: సితార్ 9-45 నవరస 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ - బి

కడప (265.5 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ ఎలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ ఎలె 8-30 ఎస్. పినాకపాణి.

(42.02 మీటర్లు)

మ. 12-30 ఎ ఎలె 2-10 టి. వెంకయ్య: వయొలిన్ 2-20 ఎ ఎలె.

(60 12 మీటర్లు)

సా. 6-00 ఎ ఎలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వాద్యగోష్ఠి: 8-00 ఎ ఎలె 8-45 పిడాయగళం: 8-55 ఎ ఎలె 9-15 అం. కార్యక్రమం 9-30 సంగీతామృతం 10-30 ఎ ఎలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి 7-45 సుబ్రహ్మణ్యం 8-15 ప్రాంజలి. 8-30 పాంచజన్య.

మ. 12-30 టి. ఎస్. కృష్ణన్, పయొలిన్ 1-00 రంగవల్లి 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన ప్రసారసమాప్తి. 3-00 హైదరాబాద్ ఎలె.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 శ్రీరంగం గోపాలరత్నం గాత్ర సంగీతం 8-55 అం. కార్యక్రమం 9-15 అం. ప్రసంగం 9-25 నిరాశ సంగీతం 9-30 వాద్యవిశేషము 9-45 లలిత సంగీతం 10-00 టి. ఎస్. కృష్ణన్: వయొలిన్ 10-15 వాతావరణసూచన ప్రసార సమాప్తి. జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 6-50 నేటి కార్యక్రమ వివరణ 6-55 అరుణోదయం 7-00 తుదిప్రాడల్‌గల్ 7-15 త. వా. 7-30 చిత్రగానం 8-00 మధురగీతం 8-15 తరువిద్యాలె.

మ. 12-30 కీర్తనమాల 1-00 హిందూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 త. వా. 2-10 పెల్లిపై 2-25 ఎస్. నరసింహులు 3-00 నాటక (తమిళం).

సా. 5-30 ఎల్. కృష్ణన్ 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-15 శెయిది కురిప్పుగల్ 6-20 (గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 కౌసల్య రామకృష్ణారెడ్డి: వీణ 8-00 ఎస్: ఎస్. బాలనారాయణమూర్తి 8-30 సమితి కార్యక్రమం 8-45 (ఢిల్లీనుంచి రిలే) 8-55 నిరాశ సంగీత: 9-00 ఎస్. ఎస్. బాలనారాయణమూర్తి 9-30 రూపకం (తమిళం) 9-45 హరికథ పి. జస్టిబాబు 10-30 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3 60.98 మీ.)

ఉ. 6-45 ఎ ఎలె 7-15 సంగీతమంజరి 7-30 ఎస్ నరసింహులు 8-15 ఎ ఎలె

(211.3, 41.90 మీ.)

మ. 10-45 అలపడుపు 11-30 మలయాళ కదంబ కార్యక్రమము 12-00 కన్నడ కదంబ కార్యక్రమము 12-30 తెలుగు ఎ ఎలె 1-00 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 పాపులర్ పిల్లలకు 3-00 తేజీ యూర్ నారాయణస్వామి.

(211.3, 60.98 మీ.)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ ఎలె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 ఎల్. కృష్ణన్ 7-15 క్లారినెట్ 7-30 ప్రసంగం (తమిళం) 7-45 ఎ ఎలె 8-30 కౌసల్య రామకృష్ణారెడ్డి: వీణ 8-55 అం. ప్రసంగం 9-15 అం. కార్యక్రమం 9-30 పాశ్చాత్యసంగీతం 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

క్రీడారంగం

భారత్‌లో జర్మన్ ఎక్స్‌లెంట్ జిట్టు పర్యటన: షెడ్యూలు ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: టోకియోలో ప్రపంచం ఒలింపిక్ పోటీలలో పాల్గొని స్వదేశానికి తిరిగి వెళ్ళేటప్పుడు 15 మంది మేటి జర్మన్ ఎథెట్‌లు భారత్‌లో పర్యటించి మూడు టెస్టుపోటీలలో పాల్గొనునున్నారు.

నవంబర్ నెల్లో రోజులు 11 కు పోటీలు ఈ టెస్టుపోటీలు జరుగనున్నవి తెలుస్తున్నది.

టెస్టుపోటీలు నిర్వహించబడిన రాష్ట్రాల క్రీడాసం

అవిశ్వాసతీర్మానంపై చర్చ ఒక 'బొమ్మలాట'

కృష్ణమీనన్ నిశితవిమర్శ: నెహ్రూ విధానాల ఉత్కృష్టత గురించి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు లోక్‌సభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, ఈ తీర్మానం దీనిపై చర్చ ఇదంతా ఒక 'బొమ్మలాట' అని అభివర్ణించారు.

అధికారంలోవున్న వందరోజులలోనూ ఈ కొత్త ప్రభుత్వం నడచిన తీరు నిజంగా నచ్చకపోయినట్లయితే, ఇంతకుముందే పార్లమెంటును సమావేశపరచాలని అలజడి వచ్చేదనీ, కాని అటువంటి దేమీ జరగలేదనీ శ్రీ మీనన్ అన్నారు.

దేశం మహాదుఃఖంనుంచి బయటపడిన ఈ తరుణంలో ఈ తీర్మానంతేవటం, ఉన్న ప్రభుత్వాన్ని పడగొట్టాలనటం ప్రతికూలవర్గాల ప్రాముఖ్యాన్ని పెంచేటటువంటిది కాదనికూడా శ్రీ మీనన్ అన్నారు.

అధికారంలోవున్నపక్షం ఒడిదుడుకులు ఏమీ లేకుండా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరచగలగటాన్ని ఈ సభా, దేశముకూడా మెచ్చుకోవలసివున్నదన్నారు.

తీర్మానంపై ఇంతవరకూ జరిగిన ఉపన్యాసాల సంఖ్య, సభవారి అభిప్రాయానికి సరియైన నిష్పత్తిలోలేదనీ, అందువల్ల ఇక్కడ ప్రభుత్వానికి ప్రాతికూల్యం చాలా ఉన్నదనే భావం బయట కలుగవచ్చునని ఆయన అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వపు 'పూర్వీకుల పాపాల' గురించి ప్రతికూలవర్గాలుచేసిన విమర్శలను పురస్కరించుకుని శ్రీ మీనన్ ఇట్లా అన్నారు: సాధారణంగా పూర్వ ప్రధానినిగానీ, ఆయన అనుసరించిన విధానాలనుగానీ ఎవరూ వెనుకవేసుకురావలసిన అవసరంలేదు. కాని ఆ విషయాలగురించి అభిప్రాయం వెలిపుచ్చటం నైతికంగా తన్నిసరి అయే తరుణం వస్తూవుంటుంది. గుత్త యాజమాన్యం సాంఘిక న్యాయం సాధించటానికి జరిగే ప్రయత్నాలను పాడుచేయకపోవటం మహాపాపంగా ఎంచటం మామూలే. లాభార్జనే ప్రధానంగా పెట్టుకొని, చిత్తమొచ్చినట్లు ధరలు పెంచి, సమాజాన్ని కాటక పరిస్థితుల్లో వుంచేవారికి ప్రణాళికల బద్ధమైన కృషి అనేది విషతుల్యంగానే వుంటుంది. జాతీయంకాబోయే పరిశ్రమలలోని వ్యక్తులూ, వర్గాలూ ప్రభుత్వ యాజమాన్యం అంటే భయపడటం సాధారణమే.

మన ఇష్టాయిష్టాలు మారవచ్చు. కాని చరిత్రను తిరగవ్రాయటం సాధ్యంకాదు. విషయాలను స్వప్నించలేము. గడచిన 17 ఏండ్లలో పూర్వపు ప్రధానీ, ఆయన సహచరులూ ఆర్థిక, రాజకీయ, నైతిక రంగాలలో సాధించిన విజయాలు విశేషమైనవి. అవోత్పత్తి 50 శాతం పెరిగింది. ప్రతిభోత్పత్తి 100 శాతం పెరిగింది. జనసమర ఉత్పత్తి 50 శాతం హెచ్చింది. ప్రాథమిక విద్యకు ఈ స్వల్పకాలంలో ఖర్చుపెట్టిన పైకం బ్రిటిష్‌హయాం మొత్తంమీద ఖర్చుపెట్టిన దానికంటే అధికం. రక్షణ విషయంలో—అన్యుల చెప్పచేతల్లోవున్న చిన్న సైన్యం ఎంతో విస్తరించి, స్వయంపోషక శక్తిని ఎంతో పెంచుకొని, మనదీ ఆధునికమైన సైన్యమేనని అనుకోదగిన స్థాయికి వచ్చింది.

అంతర్జాతీయరంగంలో భారతదేశవాణికి కొంతగణ్యత ఏర్పడటమేకాక, కనీసం మూడు సందర్భాలలో ప్రపంచ యుద్ధాన్ని నివారించిన దన్న గౌరవం ఈ దేశానికి దక్కింది. విబంధ విధానం అనేది నేడుప్రపంచ విధానం అయింది. ఈ మన ప్రాతిపదికవిధానంలో మార్పేమీ ఉండదని విదేశాంగమంత్రి ప్రకటించటం ముదావహం. ఈ విధానం మన స్వాతంత్ర్యం సర్వం సమర్థికారం ప్రాతిపదికగా ఏర్పడినట్టిది. ఆ దెండంటిలో దేనినిగానీ మనం ఒదులుకోజాలం. పాకిస్తాన్, చైనా దేనివిషయంలోనైనా ఇదే మనవైఖరి.

విబంధదేశాల సమావేశంలో మన ప్రతినిధి మన విధానాలను పునరుద్ఘాటించాలి. ఇండోనీషియా, మలేసియాల విభేదాల పరిష్కారానికి ఒక సమ్యాన్వయ సంఘాన్ని నియమించవలేయటానికి అక్కడ మనదేశం ప్రయత్నంచేయాలి. ఆసియా ప్రజలపై ఆసియా ప్రజలచేత యుద్ధం చేయించటానికి వేయబడే వన్నాగాలలో మనం ఇరుక్కోరాదు. సామ్రాజ్యవాదులు దొడ్డిదారిగుండా తిరిగి ప్రవేశించటానికి వేసే ఎత్తులను అప్రమత్తతోవుండి ఎదుర్కోవాలి.

శ్రీ బి. సి. కార్య (ప్రభుత్వం పట్టుబడ్డమైన పరిపాలన, ప్రజల శ్రేయస్సు, దేశరక్షణ—అనే మూడు ప్రధాన విధులలోదేనినీ నిర్వర్తింపలేక పోయిందన్నారు. కేంద్ర మంత్రులలో ఏ ఒకరిద్దరినో మినహాయిస్తే మిగతా వారందరి పుత్రులు, లేదా సన్నిహిత బంధువులు పెద్దపెట్టుబడిదారులు కంపెనీలలో ఉన్నతోద్యోగాలు చేస్తున్నారన్నారు.

స్వామిరామేశ్వరానంద అవినీతి విస్తారంగా వున్నదనీ, ఉన్నత పదవులలోని వారుకూడా దీనికి దూరంగాలేరనీ అన్నారు.

శ్రీ మహమ్మద్‌కోయా అభివృద్ధి ప్రణాళికల ఫలితాలు సమంగా పంపిణీ కాలేదన్నారు.

శ్రీ ఆర్. ముత్తుగౌండర్ హిందీని మాత్రమే అధికారభాషగా చేయటాన్ని తాము తుదివరకూ ప్రతిఘటిస్తామన్నారు.

అప్పడం రుచి: కృశ్చేవ్ ప్రశంస

మాస్కో, సెప్టెంబరు 17: రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ నేడు "అప్పడం" రుచిని మెచ్చుకున్నారు. ఇది యూరులు చేసే "మాట్జో" లాగా వున్నదన్నారు.

ఇచ్చట రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌కు తెరిగినవిందులో ఈప్రస్తావన వచ్చింది. అందులో అప్పడాలు వడ్డించారు. వాటిని శ్రీ కృశ్చేవ్ మెచ్చుకొని "మాట్జో"తో పోల్చగా అది ఎక్కువ రుచా? ఇది ఎక్కువ రుచా? అని ఒకరు ప్రశ్నించగా "ఇదే ఎక్కువ రుచిగా వుంది" అని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

"మాట్జో"ని తాను 41 సంవత్సరాలు కావస్తున్న దన్నారు.

శల్యచికిత్సకు ఆస్పత్రి నిర్మాణం

శీఘ్రంగా పూర్తిచేసే విషయమై ముఖ్యమంత్రి శ్రద్ధ

హైదరాబాద్, సెప్టెంబర్ 17: వైశాఖి ఇచ్చిన విరాళముతో రాజధాని నగరములో కడుతున్న శల్యచికిత్సా ఆస్పత్రి నిమిత్తము ఇంతవరకు రు 51 లక్షలు వెచ్చించినారని, త్వరలో దానిని పూర్తిచేసే ప్రారంభించడానికి సన్నాహాలు చేయవలసిందిగా సలహా ఇచ్చామనీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న చెప్పారు.

నిన్న ముఖ్యమంత్రి ఆస్పత్రి నిర్మాణము పూర్తిచేసే విషయాన్నిగూర్చి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యస్. అనంతరామన్, ముఖ్ర(రంజా, వైద్యశాఖల డైరెక్టరు శ్రీ అబ్దుల్ ఖాదర్, వైద్యశాఖ కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి ప్రభృతులతో సమాలోచన చేశారు.

పలాస్పగర్ రాజీనామా సమస్య

కామరాజ్‌తో నాయక్ మంతనాలు

న్యూఢిల్లీ, సెప్టెం 17: మహారాష్ట్ర మద్యనిషేధమంత్రి శ్రీ పలాస్పగర్ రాజీనామా సమస్యను గురించి ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చించారు.

శ్రీ పలాస్పగర్ తనకు ఇచ్చిన రాజీనామా పత్రాన్ని ఈ సందర్భంలో శ్రీ కామరాజ్, శ్రీ నాయక్‌కు అందజేసినట్లు తెలుస్తున్నది.

ఈ వ్యవహారంలో మీరు ఏమి సలహా ఇచ్చారు అని అడగ్గా "అతను పోతున్నాడు" అని శ్రీ కామరాజ్ పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

చట్టబద్ధ సంస్థగా చేనేతబోర్డు మార్పు

చేనేతకు, మరమగ్గాలకు సంబంధించిన పథకాలు అప్పజెప్పాలని అశోక్ మెహతా కమిటీ సిఫారసు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: ప్రస్తుతం నలహా సంస్థగా మాత్రమే పనిచేస్తున్న అఖిల భారత చేనేతబోర్డును చట్టబద్ధమైన సంస్థగాచేసి, చేనేత పరిశ్రమ, మరమగ్గాల పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన సమస్తమైన పథకాల అజమాయిషీదానికి అప్పజెప్పవలెనని అశోక మెహతా కమిటీ సిఫారసుచేసింది.

మరమగ్గాల పరిశ్రమకు సంబంధించిన సమస్యలను ఏకరించేదుకు భారతప్రభుత్వంచే ఈసంఘం నియమించబడింది.

చేనేతబోర్డు కొత్తవిధులను నిర్వహించేందుకు తగిన నిధులు పొందివుండవలెనని అశోక మెహతా కమిటీ స్పష్టంచేసింది. కమిటీ విచారిక ప్రస్తుత్వ ప్రభుత్వ పరిశీలనలో వున్నది. నివేదికలో పొక్కు సిఫారసులేకాక కొన్ని వ్యాఖ్యలు, అభిప్రాయాలుకూడా కలవు.

కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయ్ షా, కమిటీ నివేదికను నేడు పార్లమెంటు ఉభయసభలలోను అందజేశారు.

చేమగ్గాలను మరమగ్గాలుగా మార్చడం తిరిగి ప్రారంభించాలని, తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో సూచారంగంలోని చేనేత విభాగంలో 10 వేల మరమగ్గాలను ప్రభుత్వ సహాయంతో ప్రవేశపెట్టాలని కమిటీవారు ప్రతిపాదించారు. ఒక్కొక్కమగ్గం పెంపొల్పేందుకు 6000 రూపాయలు, నిర్వహణ పెట్టుబడి క్రింద 2700 రూపాయలు మొత్తం 8700 రూపాయలు అవసరమై వుంటుందని అంచనా వేశారు.

చతుర్థ ప్రణాళికలో పత్తి పరిశ్రమలో అదనంగా 60 వేల మరమగ్గాలు ఏర్పాటు చెయ్యవలెనన్నది. ఫైబర్ విభాగంలో, నూలు లభ్యం చూచుకొని, 40 వేల మరమగ్గాలు పెట్టవలెనన్నది. వివిధ రాష్ట్రాలలో సమోదు అయివున్న చేమగ్గాలసంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఈ లక్ష్యమగ్గాలను పంచవలెనన్నది.

మరమగ్గాల పరిశ్రమచే వస్త్రవ్యాపారం, ప్రాసెసింగ్ సహకార పద్ధతిలో జరిగేటట్లు, చూడవలెనన్నది.

మరమగ్గాల పరిశ్రమకు పారిశ్రామిక చట్టంక్రింద ప్రభుత్వం యిచ్చే సహాయమే కాక ప్రభుత్వ ఆర్థికసంస్థల పరంగా, స్టేట్‌బ్యాంకు, వాణిజ్య బాంకులపరంగాకూడా సహాయం సమకూరవలెనని సిఫారసుచేసింది. మరికొన్ని ముఖ్యమైన ధోరణులివి:

మిల్లులు ధోవతులు, చీరల ఉత్పత్తి ప్రమాణం 1964 స్థాయిలోనే వుంచాలి. రంగులచీరల ఉత్పత్తి చేసేత పరిశ్రమకే రిజర్వుచెయ్యాలి.

చతుర్థ ప్రణాళికలో అదనపు ఉత్పత్తులు వికేంద్రీకరించబడిన రంగానికే ప్రత్యేకించాలి. మిల్లులకు అదనపుమగ్గాలు యివ్వరాదు.

వికేంద్రీకృత విభాగంలో దుసుము చెల్లిస్తేనే మరమగ్గాలను రిజిస్టరుచేసే పద్ధతి కలుగజేయాలి.

దక్షిణవియత్నాంలో క్రిందటి ఆదివారంనాడు జరిగిన సైనికతిరుగుబాటుకు ప్రధాన కారకుడుగా భావించబడుతున్న బ్రిగేడియర్—జనరల్ లాయ్‌వాన్‌ఫట్‌ను చిత్రంలో మూడవదు. ఈ తిరుగుబాటు విఫలమై పోయినవంగతి పాఠకులకు తెలిసిందే. —యు.పి.ఐ.]

ముురాద్ సంఘటనపై సమగ్రమైన దర్యాప్తు

కేంద్రమంత్రి హాథీ హామీ: లోక్‌సభలో వాయిదాతీర్మానంపై చర్చకు జవాబు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: డానియల్ వాల్కాట్ మనదేశంలో దిగి, తప్పించుకుని పారిపోయిన ఉదంతాన్ని గూర్చి కూలంకషంగా దర్యాప్తు జరుగుతోందని దేశీయవ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ జె. ఎల్. హాథీ నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

అయితే ఈ సందర్భంలో భారతదేశం ఏదో కక్ష సాధిస్తోందన్న భావం కలిగించవద్దని ఆయన సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ నాథ్ పాయ్ ప్రతిపాదించిన ఒక వాయిదా తీర్మానంమీద జరిగిన ప్రత్యేక సర్వకు సమాధానం చెబుతూ శ్రీ హాథీ ఈసంగతి చెప్పారు. ఈ వాయిదా తీర్మానాన్ని, ప్రభుత్వంమీద ప్రతిపాదించబడిన విశ్వాసరాహిత్య తీర్మానంలో భాగంగా చర్చించటం జరిగింది.

"ఇది ఇప్పుడు దర్యాప్తులోఉంది. ఈదశలో (నకటనలు చేయటంవల్ల మన వైఖరికి దెబ్బతగలటంగాని, దర్యాప్తుకు అంతరాయం కలుగటంగాని సంభవించవచ్చు" అని ఆయన అన్నారు.

ఫిల్మీ (వాల్కాట్ పెట్టుకున్న పేరు) ప్రయాణంచేసిన విమానం ముురాద్‌వద్ద దిగటానికి, అతడు బొంబాయినుంచి తప్పించుకొనిపోవడానికి మధ్యగల వ్యవధిలో పర్యటనకో లేక పోయిననూట వాస్తవమేనని శ్రీ హాథీ "మామూలు" ప్రయాణికులుకాదని, ప్రయాణికులశాఖ అధికారులు తెలుసుకున్నమీదట, ఇండియన్ ఎయిర్‌లైన్స్‌సంస్థ ఉద్యోగి ఒకరు వారి పేర్లను ప్రయాణికుల జాబితాలో చేర్చి వందువల్లనే చర్య తీసుకొనడానికి వీలు కాలేదన్నారు.

ఈ సందర్భంలో మన దేశంలోనూ, విదేశాలలోనూ కూడా దర్యాప్తు జరుగుతోందనీ, ప్రభుత్వానికి "కొన్ని ఆధారాలు" లభించాయనీ మంత్రి తెల్పారు: "అతడు (వాల్కాట్) బొంగరుకు చేరవేయడానికే వచ్చాడని మేము అనుమానిస్తున్నాం. వారాంచోట్ల దాడులు జరిపాం. నిలువగడరాళ్లు లభించాయి. అయితే ఈ ఆధారాల నన్నిటినీ జతపరచవలసిఉంది. అతడికి సహాయపడినవారు ఎవరో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. కొన్ని విషయాలనుగూర్చి దర్యాప్తు జరిపేనిమిత్తం ప్రభుత్వం ఇద్దరు అధికారులను ఇంగ్లాండ్ పంపింది. వారు "రిక్తహస్తాలతో" తిరిగివస్తున్నారని నాథ్‌పాయ్ అన్నారు. కాని అది నిజంకాదు. వారు ఇంకా అక్కడ ఉండి సమాచారం సేకరిస్తున్నారు. వాల్కాట్‌ను తీసుకువచ్చేందుకు వారు అక్కడికి వెళ్ళాలనటం పరికాదు. వాల్కాటే, ఫిల్మీఅని విరూపించవలసిఉంది, అని ఆయన వివరించారు.

ఫిల్మీపేరును, అతడి అనుయాయి పేరును భాంబాయిలద్ద ప్రయాణికుల జాబితాలో చేర్చిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఉద్యోగి సంబాయషీ సంబ్రమిక్షకరంగా లేకపోవటంచేత అతడిని అరెస్టుచేయటం జరిగిందనీ, అతడు ఆ పని ఎందుకు చేశాడో తెలుసుకునేందుకు ఇంకా దర్యాప్తు జరుగుతోందనీ కూడా శ్రీ హాథీ చెప్పారు.

హైదరాబాదుకు తెనాలి బియ్యం

10,000 టన్నుల అక్కుళ్లు సప్లయి

తెనాలి, సెప్టెం 18: తెనాలినుంచి 42 వ్యాగనులలో 1000 టన్నుల అక్కుళ్లు హైదరాబాదుకు ఈనెల 21 న ప్రత్యేక రైలులో రవాణా కాగలవని ఆర్. డి. ఒ. శ్రీ ఎ. సత్యనారాయణమూర్తిగారు చెప్పారు. జిల్లా కలక్టరు ఆదేశంమీద ఇక్కడ ప్రత్యేకంగా జరిగిన మిల్లర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన నిర్ణయాలు జరిగినట్టు ఆయన వివరించారు. సివిల్ సప్లయిల జాయింటు డైరెక్టరు శ్రీ రామకోటేశ్వరరావు, విజయవాడలోని డిప్యూటీ డైరెక్టరు, జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ దామోదరరెడ్డిగార్లుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. (స్వ. వి)

విజయవాడలో అఖిల భారత జనసంఘసభలు

గుంటూరు, సెప్టెంబరు 15: 1965 జనవరి 23 నుంచి 25 వరకు విజయవాడలో అఖిల భారత జనసంఘం మహాసభలు జరగనున్నవి. ఈ సందర్భంలో గుంటూరులోని జనసంఘ కార్యాలయంలో స్థానిక సంఘ సభ్యులు సమావేశమై సంఘ సభ్యత్వం పెంచడాన్ని గురించి చర్చలు జరిపారు. "జాగృతి" పత్రిక సంపాదకులు శ్రీ తూములూరి లక్ష్మీనారాయణగారు సమావేశంలో ప్రసంగిస్తూ సంఘలక్ష్యాలు వివరించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఠాకూర్‌గారు స్థానిక సమావేశాలలో ప్రసంగిస్తూ కాంగ్రెసు పరిపాలనను విమర్శించారు. (స్వ. వి)

సహకార సంఘాల డబ్బుదుర్వినియోగం

మైసూరు రాష్ట్రంలో 15 మందిపై నేరారోపణ

బెంగుళూరు, సెప్టెంబరు 16: మైసూరు రాష్ట్రంలోని 14 సహకార సంఘాలలో మొత్తం రు. 83,458.23 లు దుర్వినియోగం చేయబడినట్లైనది. ఈ సందర్భంగా 11 సొసైటీలకు చెందిన 15 మందిపై క్రిమినల్ ఫిర్యాదులు చేయబడినవి. ఒక మాజీ సేల్స్‌మన్‌ను, ఒక బ్యాంకు మానేజర్‌నీ, ఇద్దరు గౌరవ కార్యదర్శులను అరెస్టుచేసి, జామీనుపై వదలడమైనది. కేసుల విషయమై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

మైసూరు ప్రభుత్వం చేసిన పత్రికా ప్రకటనలో పై విషయాలు వెల్లడించబడినవి. స్థాపించబడలేనట్టు, చెప్పబడే గృహనిర్మాణ సహకార సంఘాల పేరుతో, నాటి నాటా ధనమునకుగాను కొందరు డబ్బు వసూలుచేస్తూ, రసీదులు ఇస్తున్నారనీ, అలా వసూలు చేసిన డబ్బును బ్యాంకులో జమకట్టక దుర్వినియోగం చేయడం జరుగుతున్నదనీ, గనుక ప్రజలు ఇలాంటి 'బోగస్ సొసైటీల' విషయంలో జాగ్రత్తగా ఉండాలనీ ప్రభుత్వము హెచ్చరించింది.

జీవితభీమా సంస్థ పునర్వ్యవస్థీకరణ

పట్టాదారులకు, ఉద్యోగులకు చిక్కులు: అధికార కేంద్రీకరణలో ప్రమాదాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 17: పార్లమెంటు అంచనాల సంఘం, ఉన్నతాధికార సంఘాల సిఫార్సులకు వ్యతిరేకంగా జీవిత భీమా సంస్థవారు పునర్వ్యవస్థీకరణ పథకాన్ని అమలుచేయడానికి పూనుకుంటున్నారు. దీనివల్ల ఉద్యోగులేకాక పట్టాదారులు కూడ అనేక చిక్కులకు లోనుకావలసి వస్తుందనీ, అందుచేత దీనిని నిలుపుదల చేయాలనీ ప్రజాప్రతినిధులను కోరుతూ మచిలీపట్టణం డివిజన్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఉద్యోగుల సమాఖ్య విజ్ఞప్తి చేసింది.

"బోర్డు చేర్మెన్ లేక యే సభ్యుడైనా దేవస్థానమునకు సంబంధించిన సంస్థలను, ఆస్తులను తనిఖీ చేయుటకు అనుమతివ్వడమైనది."

ఇదివరకు అనుమతి లేకుండా చేర్మెను మరికొందరు సభ్యులు చేసిన ప్రయాణములకు టి. ఏ., డి. ఏ. బిల్లులు ఇవ్వడములో ఆడిటరు అక్షేపణ, అందుపై బోర్డు ఎండోమెంటు కమీషనరుకు వ్రాయడంపై, ఇట్టి ఉత్తరువు కమీషనరు ఇవ్వడం జరిగింది. అందుపై బోర్డుపై ఉత్తరవును చర్చించి ప్రతిప్రయాణము అవసరము, ముందుగా వూహించి పిటిషనుగులో తీర్మానం చేయడం కష్టమని అందుకని 'జెనరల్ శాంక్షన్' చేసికుంటే చాలునని అభిప్రాయం పడినది.

దేవస్థానములు [illegible] యే సభ్యుడైనా కూడా ఇతరులు [illegible] విషయములో పాల్గొనుటకు అనుమతి [illegible] ఏర్పాటుచేయబడినది.

అనేకమంది పండితులు, రచయితలు మండి తమ పుస్తకములను తిరుమల దేవస్థానం ప్రచురించునట్లు అభ్యర్థిస్తూ, వస్తువును విజ్ఞప్తులను పురస్కరించుకొని, బోర్డువారు అట్టి వాటిని పరిశీలించి, అవి ఆధ్యాత్మికవిలువలు భక్తి ప్రబోధమునకు ఎంతవరకు తగినవి నిర్ణయించి సలహా ఇచ్చుటకుగాను ఒక సబ్ కమిటీ (1) శ్రీ బి. ఆర్. శర్మ (కేంద్ర సంస్కృత విద్యాపీఠ డైరక్టరు) (2) శ్రీ డి. టి. తాతాచార్యులు, (3) శ్రీ టి. కె. వి. ఎన్. సుదర్శనాచార్యులు (ఓరియంటల్ కాలేజి ప్రిన్సిపాలు)గార్లతో ఏర్పాటు చేయుటకు తీర్మానించినది.

పండిత శ్రీ గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్,
మదురాను-17



డిస్ట్రిబ్యూటర్లు: మద్రాసు రాష్ట్రమునకు: ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్, 26, ఎలియాలు చెట్టి వీధి, మద్రాసు—1, ఫోన్: 23615; బ్రాంచి: 143, ఉత్తరఆవని మూల వీధి, మధురై—1,

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 38

Applications are invited for undermentioned posts. Age as on 1.1.64 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances; and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 p (Rs. 1.87 p for Scheduled Castes and Scheduled Tribes) 19th October, 1964 (2nd November, 1964 for applicants from abroad).

Posts at S. Nos. 1(a) & (b), 2(a) & (b), 4(a), (b), (c), (d) & (e), 6(a) & (b), and 7 permanent. Posts at S. Nos. 9 and 15 permanent but appointment on temporary basis. Post at S. No. 14 temporary but likely to be made permanent. Posts at S. Nos. 2(c), 3, 5, 8(a) and (b), 10, 11, 12 and 13 temporary but likely to continue.

Some posts at S. Nos. 8(a) and (b) reserved for Scheduled Castes/Scheduled Tribes; Posts at S. Nos. 2(a), 4(e), 14 and 15 and one post at S. No. 1(b) and 3 posts at S. No. 13 reserved for Scheduled Castes; Post at S. No. 6(a), and one post each at S. Nos. 4(c) and 4(d) reserved for Scheduled Tribes, if such suitable candidates available; otherwise treated as unreserved.

1. PROFESSORS (a) ONE IN CIVIL ENGINEERING, (b) TWO IN MECHANICAL ENGINEERING (i) HEAT ENGINES; AND (ii) APPLIED MECHANICS, DELHI POLYTECHNIC, DELHI. Pay Rs. 1100—50—1300—60—1600. Age 50 years and below. Qualifications essential (i) Bachelor's Degree in Civil Engineering (for a), in Mechanical Engineering (for b) of a recognised University. (ii) About seven years' teaching and professional/or research experience for (a) and (b) both.

2. ASSISTANT PROFESSORS (a) ONE IN ELECTRICAL ENGINEERING (TELE-COMMUNICATION), (b) ONE IN MECHANICAL ENGINEERING (HEAT ENGINES), (c) ONE IN CIVIL ENGINEERING (IRRIGATION), DELHI POLYTECHNIC, DELHI. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 45 years and below. Qualifications essential (i) Bachelor's Degree in Tele-Communications/Electronics Engineering (for a), in Mechanical Engineering (for b), in Civil Engineering (for c), of a recognised University. (ii) About 5 years' professional/or research and teaching experience, for (a), (b) and (c).

3. ONE DAIRY ENGINEER (MECHANICAL), MINISTRY OF FOOD & AGRICULTURE. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 45 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering of a recognised University or equivalent. (ii) About five years' experience of handling and maintenance of machinery and other equipment in a large dairy factory/food processing factory/mechanical workshop or other engineering establishment in a responsible capacity.

4. LECTURERS (SR. SCALE) (a) ONE IN CIVIL ENGINEERING (PUBLIC HEALTH ENGINEERING), (b) ONE IN MECHANICAL ENGINEERING, (c) TWO IN MECHANICAL ENGINEERING (MACHINE DRAWING), (d) TWO IN MECHANICAL ENGINEERING (ONE FOR THERMODYNAMICS AND ONE FOR POWER PLANT), AND (e) ONE IN MECHANICAL ENGINEERING (HEAT ENGINES), DELHI POLYTECHNIC, DELHI. Pay Rs. 400—40—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Qualifications essential (i) Degree in Civil Engineering (for a), Degree in Mechanical Engineering (for b, c, d and e). (ii) About three years' professional/or research and teaching experience. (May be waived in the case of those persons who possess post-graduate qualification) (for all posts).

5. ONE ASSISTANT SOIL CONSERVATION OFFICER (ENGG.), SOIL CONSERVATION RESEARCH DEMONSTRATION AND TRAINING CENTRE, IBRAHIMPATAN, MINISTRY OF FOOD & AGRICULTURE. Pay Rs. 400—40—800—50—950. Age 35 years and below. Qualifications essential (i) Degree in Civil Engineering or Degree in Agricultural Engineering of a recognised University. (ii) About three years' experience in Civil Engineering or Agricultural Engineering.

6. LECTURERS (ORDINARY SCALE) (a) ONE IN MECHANICAL ENGINEERING (APPLIED MECHANICS), (b) ONE IN MECHANICAL ENGINEERING (ENGINEERING DRAWING AND DESIGN), DELHI POLYTECHNIC, DELHI. Pay Rs. 375—25—500—30—590—EB—30—650. Age 35 years and below. Qualifications essential (i) National Certificate in Mechanical Engineering from a recognised Institution or equivalent for (a) & (b). (ii) For (b) about 5 years' professional/teaching experience; *OR* About one year's experience in the case of those who possess a Bachelor's Degree in Mechanical Engineering or equivalent. For (a) about five years' drawing and design experience in a good Workshop/Design Office/Technical Institution; *OR* About ten years' experience in the case of those who possess a recognised Diploma in Mechanical Draftsmanship obtained after 3 years at the BHU or College of Technology, Jadavpur.

7. ONE ASSISTANT WORKSHOP SUPERINTENDENT, DELHI POLYTECHNIC, DELHI. Pay Rs. 375—25—500—30—590—EB—30—650. Age 35 years and below. Qualifications essential (i) National Certificate or Diploma from a recognised Institution in Mechanical Engineering. (ii) About three years' experience in a large mechanical engineering workshop.

8. (a) FIVE DEPUTY CONTROLLERS OF MINES AND (b) FIVE ASSISTANT CONTROLLERS OF MINES, INDIAN BUREAU OF MINES, MINISTRY OF STEEL & MINES. Pay: Posts (a) Rs. 900—40—1100—50—1400; Posts (b) Rs. 510 in the scale of Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 & 35 years and below for posts (a) and (b) respectively. Qualifications essential (i) Diploma in Mining of the Indian School of Mines and Applied Geology, Dhanbad, or Degree in Mining Engineering of a recognised University or Institute or equivalent. (ii) For posts (a) About six years' experience of which about four years should have been in a responsible position in a mine or Government Department dealing with mines. For posts (b) About three years' experience in metalliferous mines/mine valuation/inspection of mines/underground survey and sampling, preparation of assay plans and estimation of reserves.

9. ONE ASSISTANT PROFESSOR OF BOTANY, POST-GRADUATE SCHOOL, I.A.R.I., NEW DELHI. Pay Rs. 400—40—800—50—950. Age 35 years and below. Qualifications essential (i) M.Sc. degree in Botany or Agriculture with specialisation in Plant Physiology, or Associate of I.A.R.I. in Agricultural Botany with specialisation in Plant Physiology. (ii) About three years' experience of research and teaching in Plant Physiology as evidenced by published papers.

10. ONE EXTENSION OFFICER (JUNIOR), DIRECTORATE OF EXTENSION, MINISTRY OF FOOD & AGRICULTURE. Pay Rs. 400—40—800—50—950. Age 45 years and below. Qualifications essential (i) Degree in Agriculture. (ii) About three years' experience in a responsible capacity in the Department of Agriculture or Community Development under the State or Central Government, preferably in Agricultural Extension Work. (iii) Experience of organising rural youth clubs and rural youth activities.

11. ONE RESEARCH OFFICER, FOREST RESEARCH INSTITUTE & COLLEGES, DEHRA DUN. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential: M.Sc. degree in Physics with Chemistry and Mathematics as subjects at Degree stage *OR* M.Sc. degree in Chemistry with Physics and Mathematics as subjects at Degree stage.

12. ONE RESEARCH ASSISTANT (BACTERIOLOGY), CENTRAL DRUGS LABORATORY, CALCUTTA. Pay Rs. 325—15—475—EB—20—575. Private practice of any kind not allowed. Age 35 years and below. Qualifications essential (i) Degree in Medicine *OR* Master's Degree in Bacteriology, Biochemistry or Microbiology. (ii) About one year's research experience in Microbiology.

**13. FOUR INSTRUCT

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ భాద్రపద శు॥త్రయోదశి 1964 సం॥ సెప్టెంబర్ 19 శనివారం
శు॥ త్రయోదశి రా. 12 8; ధనిష్ఠ సా. 6-55; వర్జ్యం రా. 2-16 ల 3-54 కు.
శు॥ చతుర్దశి సెప్టెంబర్ 20 ఆదివారం
అ॥ చతుర్దశి రా. 11-52; శతభిషం సా. 7-26; వర్జ్యం రా. 1-49 ల 3-25 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవరి యుపకృతియు తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ భాద్రపద శు॥త్రయోదశి
శనివారం

గ్రామోద్యోగులు

గ్రామోద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రద్ధతీసుకుని, వారి సమస్యను పరిష్కరించడానికి పూనుకోవడం ప్రశంసనీయం. ఈ సమస్యా పరిశీలనకు ప్రత్యేకంగా నియమింపబడిన మంత్రి వర్గ ఉపసంఘం, ఈ నెల 15, 16 తేదీలలో సమావేశమై గ్రామోద్యోగుల వాదమేమిటో విన్నది. ఈ సంఘం ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయానికి రాగలదని ఆశించవచ్చు.

గ్రామోద్యోగుల సమస్య ఈ నాటిది కాదు. గత పదిపన్నెండేళ్ళుగా ఇటు ప్రభుత్వాన్ని, అటు గ్రామోద్యోగులను వేధిస్తున్న సమస్య ఇది. ముఖ్యంగా గ్రామోద్యోగుల వారసత్వాన్ని రద్దు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినది లగాయతు, గ్రామోద్యోగి వ్యవస్థ అవ్యవస్థగా మారిపోయింది. దానికి తోడు ఆ తీర్పు ఆధారంగా చేసుకుని, రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 నుండి గ్రామోద్యోగుల ఉద్యోగాలు తాత్కాలికమైనవిగా ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామోద్యోగులలో లేనిపోని భయాందోళనలు, అనిశ్చయస్థితి ఏర్పడ్డాయి. ఇటీవల గ్రామోద్యోగుల విషయం పరిశీలించడానికి ప్రభుత్వం నియమించిన ఉన్నితన్ సంఘం, ఆ అనిశ్చయస్థితిని తొలగించకపోగా మరింత రెచ్చగొట్టి సమస్యను జటిలం చేసివేసింది. ఈ నివేదికను సమీక్షించడానికి ప్రత్యేక మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటైందంటే, ఉన్నితన్ సంఘ సిఫార్సుల మూలంగా గ్రామోద్యోగులకు కలిగే కష్టనష్టాలేమిటో ప్రభుత్వం కొంత వరకైనా గుర్తించిందనే అర్థం.

ఉన్నితన్ సంఘం నివేదికపట్ల గ్రామోద్యోగుల ప్రధానమైన అభ్యంతరం ఈ సంఘపు సిఫార్సులు అమలుజరిపితే కొన్నివేల మందికి ఉద్యోగాలు ఊడిపోతాయని. ఇది కేవలం నిరాధారమైన భయమని కొట్టివేయడానికి వీలు లేదు. ఉన్నితన్ సంఘం ఆంధ్రప్రాంతంలో పార్ట్ టైం గ్రామోద్యోగుల వ్యవస్థనూ, తెలంగాణాలో వతన్ దారీపద్ధతిని రద్దుచేయాలని సూచించింది. గ్రామోద్యోగులను పూర్తి కాలపు ఉద్యోగులుగా నియమించాలని గ్రామాల గ్రూపింగ్ పద్ధతి ప్రవేశపెట్టాలని సూచించింది. అంతేగాక వివిధ హోదాలలో పెక్కుమందిని పార్ట్‌టైం ఉద్యోగులుగా నియమించే కంటే, కొద్దిమందిని పూర్తి కాలపు ఉద్యోగులుగా నియమించడం మంచిదని, కొన్ని గ్రామాలను యూనిట్‌గాచేసి ఒక గ్రామాధికారిని, పని ఎక్కువగాఉంటే మరో ఇద్దరు అసిస్టెంట్లను-మొత్తం ముగ్గురికి మించకుండా ఏర్పాటుచేయాలని ఈ సంఘం అభిప్రాయపడింది. ఇలా గ్రామాలను వర్గీకరించి యూనిట్లుగా చేయడంతో గ్రామోద్యోగులు భయపడుతున్నట్లులనేక వేలమందికి ఉద్యోగాలు పోవడం జరగవచ్చు అందుచేతనే గ్రామోద్యోగులకు వేతనపు స్కేలు, కరవుభత్యం, ప్రావిడెంట్ ఎండ్, విద్యా వైద్య సౌకర్యాలు వగైరా ఇవ్వాలని ఈ సంఘం సిఫార్సుచేసినా అది గ్రామోద్యోగులకు సంతోషం కలుగ జేయలేకపోయింది.

పైపెచ్చు, గ్రామాలను వర్గీకరించి యూనిట్లుగా మార్చి, గ్రామ సిబ్బందిని తగ్గించడానికి ప్రభుత్వం ఒప్పుకుంటుందేగాని, ప్రభుత్వోద్యోగులకు మాదిరి వేతనపు స్కేలుగాని, తదితర సౌకర్యాలుగాని ప్రభుత్వం ఇవ్వదని ఇవ్వలేదని గ్రామోద్యోగులకు తెలుసు. ఈ రెండు పని చేయలేనప్పుడు, మొదటిది మాత్రమే అమలుజరిపి గ్రామోద్యోగులను నిరుద్యోగులుగా చేయడం సబబనిపించుకోదు.

వంశపారంపర్యపు హక్కు వదలుకోడానికి, రాజ్యాంగ విహితమైన కొత్త పద్ధతిలో గ్రామోద్యోగవ్యవస్థ రూపొందడానికి గ్రామోద్యోగులు సిద్ధంగానే ఉన్నారు. అయితే వారసత్వపు హక్కు పోయినంత మాత్రాన, తమ ఉద్యోగాలు పోవాలని అర్థం కాదని, అవని చేయరాదనీ వారు కోరుతున్నారు. ఇప్పుడు ఆ ఉద్యోగాలలో ఉన్నవారు అనివార్య పరిస్థితులలో తొలగిపోవలసివచ్చినా, మరేకారణం వల్లనైనా ఆ ఉద్యోగాలు ఖాళీ అయినా, సోదరులు దగ్గరిబంధువులు మొదలైనవారిలో ఎవరికైనా ఇవ్వాలని వారు కోరుతున్నారు. గ్రామోద్యోగికి కావలసిన అర్హతలు ఉన్నట్లయితే, అటువంటివారికి ఉద్యోగాలివ్వడానికి ఆక్షేపణ ఉండరాదు.

గ్రామోద్యోగుల సబబైన ఈ కోర్కెలు తీర్చడంలో ఉన్నితన్ సంఘం నివేదిక అడ్డువస్తే దానిని ప్రక్కకు నెట్టి, ఉభయత్రా సమరసమైన నిర్ణయానికి రావచ్చు. సమస్యను జటిలంచేసే స్వభావంగల నివేదిక, మూడేళ్ళపాటు కష్టపడి తయారు చేయబడినదైనా దానినే ఎట్లుకు వేళ్లాడానక్కరలేదు. అనిశ్చయస్థితి తొలగించి, ఇకముందు ఎలాంటి ఆందోళనకు తావులేనివిధంగా గ్రామోద్యోగి వ్యవస్థను రూపొందించడమే ఇప్పుడు జరగాల్సిన పని.

మంత్రులచే ఎన్నికల విరాళాలు వసూళ్లు

ఆరోపణలకు నందా ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: గత జనరల్ ఎన్నికలలో విరాళాలు వసూలుచేసి, అందుకు సంబంధించిన లెక్కలను పార్టీకి సమర్పించని మంత్రి అంటూ ఎవ్వరూలేరని శ్రీ నందా నేడు రాజ్యసభలో విశదంచేశారు.

ఇటువంటి ఆరోపణను కుమారి శాంతా విశిష్ఠ అనే కాంగ్రెస్ సభ్యురాలు ఏప్రిల్ 25 న సభలో ఒక ఆరోపణచేసివున్న విషయాన్ని శ్రీవాజపేయి ప్రభుత్వం దృష్టికి తెచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ నందా ఇంకా ఇట్లా అన్నారు: ఈ ఆరోపణకు సంబంధించి విచారణ జరిపించబడింది. దాని వలన అక్రమంగా విరాళాలు వసూలుచేసిన సందర్భాలు లేవని తేలింది. ఇపోతే వ్యక్తిగతంగా సభ్యులు పార్టీకి ఆరా చెప్పడం సంగతి ప్రభుత్వానికి సంబంధించిన విషయంకాదు."

రక్షణ, అభివృద్ధి వ్యయాలలో కోత వుండదు: టి. టి. కె.

దీర్ఘకాలిక పథకాలకు అది దెబ్బఅని వెల్లడి: వ్యవసాయానికి ప్రాధాన్యంపై వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:

సప్లయిలు సరిగా లేనందున తాత్కాలికపు ఇబ్బందులు తలెత్తినంత మాత్రాన రక్షణవ్యయాన్నికాని, అభివృద్ధికృషి వ్యయాన్నికాని తగ్గించడం జరగదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు విశదంచేశారు.

శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి మంత్రివర్గంపై తేబడిన విశ్వాసరాహిత్య తీర్మానంపై లోక్‌సభలో చర్చలో శ్రీ కృష్ణమాచారి దోక్యం కలిగించుకొని రక్షణ, అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన నిర్ణయం తిరుగులేనిదనీ, మార్చ వీలులేనిదని చెప్పారు.

ఈ సమస్యను స్వల్పకాలిక దృక్పథంతో మాడినట్లయితే దేశ దీర్ఘకాలిక అభ్యుదయం బాగా దెబ్బతినగలదని అన్నారు.

శ్రీ నెహ్రూ విధానాలను ప్రభుత్వం తారుమారు చేసిందన్న ఆరోపణలను టి.టి.కె. ఖండిస్తూ "ఆయన మాపిన వెలుగుబాట యింకా ప్రకాశిస్తూనే వున్నది. అదే మనకు కూడా మార్గం" అని విశదం చేశారు.

చతుర్థ ప్రణాళిక

ప్రస్తుతం ఆయారీలో వున్న చతుర్థ పంచవర్ష ప్రణాళిక పట్ల ప్రభుత్వ దృక్పథాన్ని కేంద్రమంత్రి వివరిస్తూ దేశపాలి ముఖ్యమైన వ్యవసాయ రంగంలో పురోగమించడానికి తగినంత వనరు కలుగజేయడం అవసరమన్నారు. ఉత్పత్తిదారుకు, వినియోగదారుకు తగిన ధరల విధానం అనుసరించబడగలదని హామీ యిచ్చారు.

చతుర్థ ప్రణాళికా కాలంలో ఫెర్టిలైజర్ల ఉత్పత్తికి, క్రిమిసంహారక ద్రవ్యాల ఉత్పత్తికి, ట్రాక్టర్లు, పంపులు, డీజిల్ ఇంజన్‌లతో సహా వ్యవసాయయంత్రాల పరికరాల ఉత్పత్తికి ప్రభుత్వం అధిక శ్రద్ధ వహించగలదన్నారు.

ఈవరకే ప్రారంభించిన భారీ ఇంజనీరింగ్, లైట్ ఇంజనీరింగ్ పరిశ్రమలను పూర్తిచెయ్యగలమన్నారు. కాగా అదనంగా దుక్కిటనుము, ఇక్కు ఉత్పత్తి, వృద్ధిచెయ్యగలమన్నారు. పక్కర, ఔషధాలు, కీటనాయిలు, కాగితం, పట్టువరిశ్రమలలో ఉత్పత్తి వృద్ధిని తలపెట్టనామన్నారు.

భారీపరిశ్రమలపట్ల అధికశ్రద్ధ చూపి వ్యవసాయాన్ని అశ్రద్ధచేశారనే ప్రతిపక్షం వారి ఆరోపణ అర్థరహితమన్నారు. అందులో కొంత నివేదంకూడా కలదన్నారు.

విదేశాలపై ఆధారం తగ్గడానికి శీఘ్ర గతిని పారిశ్రామికాభ్యున్నతి సాధించడం భారత్ వంటి దేశాలకు తప్పనిసరి అని ఆయన విశదం చేశారు.

ధరల పెరుగుదల

దేశంలో ధరల పెరుగుదలవల్ల ఏర్పడిన తీవ్రపరిస్థితిని టి. టి. కె ఒకవైపు గమనిస్తూ అనేదేశాలతో పోల్చిచూస్తే ఇప్పటి పెరుగుదల తక్కువన్నారు. గత కొద్దిసంవత్సరాలుగా ప్రకృతి కరుణించకపోవడం ధరల పరిస్థితికి ఒక కారణమన్నారు.

ధరలు హెచ్చుతున్నా పెరిగినప్పుడు కార్మికుల జీతాలు పెంచవలసిందేకాని అందువల్ల నివళయం ఏర్పడి పెరుగుదలలు వృద్ధి కాకూడదన్నారు.

గుప్తధనం వెలికితీయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదంటూ (దవ్వాల్సదానికి కొంతవరకు ధనం దాచడం కారణమని చెప్పారు.

యూనిట్ ట్రస్ట్, పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు నిధుల సేకరణకు సహాయపడగలని ఒక విమర్శకు జవాబిచ్చారు.

ఒక సంవత్సరంగా ధరలు నివరీతంగా పెరిగిపోవడంలట్టి ఉత్పత్తివృద్ధిచెయ్యవలసిన ఆ వశ్యకత, సంపీడనవిధానాన్ని అభివృద్ధిపరచవలసిన అవశ్యకత దోయకమౌతున్నవన్నారు

వ్యవసాయోత్పత్తుల ధరలు నిలకడగా వుండాలంటే ప్రభుత్వం పెద్దయెత్తున వ్యాపారనిర్వహణకు దిగవలెన్నారు.

రైతుల విషయంలో తగిన ధరల విధానాలు అనుసరించడంకూడా అవసరమన్నారు.

శ్రీ పీలర్ అల్వారెస్‌కు సమాధానంగా పరకు కనిని ధరమ క్రమంగా పెంచుతూ వచ్చామన్నారు. సమన్వయధరల విధానంలేనిదే నివనవ్యయం స్థిరపర్చాయిలో వుండదన్నారు. వ్యవసాయోత్పత్తుల వ్యాపారంలోనేకాక కొన్ని నిత్యవినియోగవస్తువులలో వ్యాపారంలోకూడ ప్రభుత్వం అధికాబాధ్యతలు వహిస్తే తప్ప ధరల ప్రమాణం ఒకే స్థాయిలో వుండజాలదని టి. టి. కె. చెప్పారు.

నాల్గవ ప్రణాళిక ముసాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: వాల్గవ ప్రణాళిక ముసాయిదా 1965 మార్చి-ఏప్రిల్‌లో ప్రకటించబడుతుందని శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ధాన్య వ్యాపారసంస్థ కార్యాలయం

ఆంధ్రలో పెట్టాలని కేంద్రానికి అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెం 17: అపారధాన్యాల ప్రభుత్వ వ్యాపార సంస్థను మద్రాసులో గాకుండా ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్టాలని కేంద్రప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాది విన్నవించాని, ఈ సంస్థను మద్రాస్‌లో పెట్టడానికి తమ అనుమతిని తెలిపారని, ఆంధ్రప్రదేశ్‌లో ఏడులక్షల టన్నుల ధాన్యము మిగులు పుటుంది గనుక వాస్తవముగా ఈసంస్థను నెలకొల్పడానికి అనువైన రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని రాష్ట్ర వ్యవసాయ, ఆహారశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే గనుక ఈ సంస్థను పెట్టదలము విషయంవస్తే విజయవాడకంటే అనువైన స్థలం మరొకటి తమకు కనిపించడము లేదనికూడా శ్రీబలరామిరెడ్డి అన్నారు.

మహిళా విద్యపై గోష్ఠి

హైదరాబాద్, సెప్టెం 17: మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం 19 వ తేదీన జూబ్లీహాల్లో మహిళా విద్యపై గోష్ఠిని ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు రాజేంద్రనగర్‌లో వ్యవసాయ కళాశాల విద్యార్థుల సభలో ప్రసంగిస్తారు. 20 వతేదీ ఉదయం బయలుదేరి మద్రాస్‌కు తిరిగివెడతారు.

రాష్ట్రాలమధ్య ఆహార ధాన్యాల వ్యాపారం

ప్రభుత్వరంగంలో జరగాలని అభిప్రాయం

మద్రాస్, సెప్టెంబరు 17: రాష్ట్రాల మధ్య ఆహార ధాన్యాల వ్యాపారము ప్రభుత్వరంగములో వుండాలని మద్రాస్ మంత్రివర్గాలలో అభిప్రాయంగావున్నది.

ప్రస్తుతపు విధానములో ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రమునకు ఆహారధాన్యాలను చేర్చే సందర్భమున లాభమును వర్తకులు పొందుతున్నారు. ఆహారధాన్య వ్యాపారం ప్రభుత్వాధీనరంగా జరిగితే ఆయాప్రాంతాలలోని వాడకమదార్లకు ఇబ్బందిలేకుండా వ్యాపారము సక్రమంగా జరుగగలదని భావిస్తున్నారు. రాష్ట్రంలో వ్యాపారము వర్తకుల చేతుల్లో వుండాలని అంగీకరిస్తున్నారు. ఈ విషయమై రాష్ట్రాల ప్రభుత్వము కేంద్రానికి వ్రాసినట్లు తమ సూచనను శీఘ్రంగా ఆమోదించడము మంచిదని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

మద్రాస్‌కు ఆంధ్రా బియ్యం

సెప్టెంబరు, అక్టోబరు నెలలకు ఆంధ్ర నుండి మద్రాస్‌కు 32 వేల టన్నుల బియ్యాన్ని కేటాయించారు. టి. యు. సి. ఎస్. పార్టుటాన్ సహకార టోకు వ్యాపార సంస్థ, చంగల్పట్టజిల్లా సహకార సప్లయి మార్కెటింగ్ సొసైటీలు 3 వేల బస్తాల బియ్యాన్ని కదల్చారు. ఈ వారాంతములోగా వీరు మరో 11 వేల బస్తాలు లేదా 800 టన్నులబియ్యం రవాణాచేసుకుంటారు.

భారత సాధుసమాజ వార్షిక మహాసభ

కొట్టాయం, సెప్టెంబర్ 17: అఖిల భారత సాధుసమాజ వార్షిక మహాసభ జనవరి మొదటివారంలో, యిక్కడికి సమీపంలోని కురిచి అతురాశ్రమంవద్ద జరుగుతుంది.

రెండు రోజులపాటు జరుగనున్న యీ సమావేశానికి దేశంతోని వివిధ ప్రాంతాలకు, చెందిన దాదాపు 300 మంది సన్యాసులు, ప్రముఖ మఠాధిపతులు పాల్గొంటారని రాష్ట్ర సాధుసమాజం అధ్యక్షుడు స్వామి అతురదాస్ చెప్పారు.

ఆహార విధానంలో నాల్గు ఆశ్రమాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: జనాభా పెరుగుదలను అరికట్టడానికి ఆహారమంత్రి తమ ఆహారవిధానంలో 'నాలుగు ఆశ్రమాల'ను ప్రవేశపెట్టాలని నేడు రాజ్యసభలో ఒక కాంగ్రెసు సభ్యుడు సూచించాడు.

ఆహార చర్చలో పాల్గొంటూ శ్రీ జె. ఎస్. పిళ్లి ఒక్క వయస్సు వచ్చేదాకా స్త్రీలు, పురుషులు, పెళ్ళి చేసుకోకుండా శాసనంద్వారా వారిచేత 'బ్రహ్మచర్యం' అవలంబింప చేయాలని అన్నారు.

గృహస్థాశ్రమంలో ముగ్గురు పిల్లలుకన్నా ఎక్కువమంది పిల్లలున్న వారిపై పన్ను విధించాలని ఆయన సూచించారు. "50 సంవత్సరాలు దాటాక ప్రజలు అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళగా జీవిస్తూ స్వచ్ఛందంగా వాన ప్రస్థాశ్రమాన్ని స్వీకరించాలి. 60 సంవత్సరాల తర్వాత సన్యాసాశ్రమంలో ప్రజలు ప్రజాసేవలో ధ్యానంలో గడపాలనికూడా సూచించారు.

మలేషియా ఫిర్యాదు

మండలిలో రష్యా వీటో

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 17: ఇండోనీషియాపై మలేషియా చేసివున్న ఫిర్యాదుపై భద్రతామండలిలో నార్వే ప్రతిపాదించిన తీర్మానాన్ని రష్యా నేడు వీటోచేసింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 9 ఓట్లు, ప్రతికూలంగా 2 ఓట్లు పడ్డాయి. రష్యా, జెకోస్లొవేకియా వ్యతిరేకంగా ఓటుచేశాయి

మండలిలో రష్యా ఉపయోగించిన 'వీటో'లో ఇది 102 వది. ఈ వీటోమూలంగా మలేషియా ఫిర్యాదుపై మండలి అటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయకుండా చర్చ అంతం చెందించబడింది.

విజయవాడ పి.డబ్ల్యు.డి. కార్మికుల సమ్మె

విజయవాడ, సెప్టెంబరు 17: సీతారామరావు పి. డబ్ల్యు. డి. వర్కుషాపు కార్మికులు నిన్న మూడవరోజునకూడ సమ్మె కొనసాగించారు. వాండ్‌మజ్దూర్‌సంఘ అజ్మాయిషీలోని కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. 115 మంది మాత్రము సమ్మెలో పాల్గొన్నారని వర్కుషాపు అధికార ప్రతినిధి తెల్పారు.

నిన్న ఎక్కువమంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారనీ, నేడు నాగార్జునసాగర్ క్యాంపులోని కార్మికులు కూడా సమ్మెలో పాల్గొంటారని కార్మికుల యూనియన్ వర్గాల వారు చెప్పారు.

ప్రవేట్ ఉక్కు కంపెనీ బాకీలు

వసూలుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: రెండు, ప్రైవేట్ ఉక్కుకంపెనీలకు ఇచ్చిన మొత్తంలో 20 కోట్ల బుణాలను "దేశంలో ఉన్న వారికల్లగాని విదేశాలలో ఉన్నవారివల్లగాని ఏలాంటి వత్తిళ్లకు లోనుకాకుండా", ప్రభుత్వం వసూలు చేస్తుందని ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు.

ఆ కంపెనీల (తాతా, ఇండియన్ బర్నింగ్ అండ్‌స్టీల్ కంపెనీలు)నుంచి వడ్డీతో సహా బుణాలు వసూలు చేసేందుకు "కట్టుదిట్టమైన" చర్య తీసుకోవాలని శ్రీయుతులు ఎ. బి. వాజ్‌పేయీ, భూపేశ్‌గుప్త ప్రశ్నోత్తరాల సమయంలో సూచించారు.

అరెడు కంపెనీలు వడ్డీకూడా చెల్లించలేదని మంత్రి అంగీకరించారు. వాటికి ఇచ్చిన ప్రత్యేక బుణాలను తీరిగి రాబట్టుకునే పద్ధతిపై వాటి ప్రతినిధులతో మంతనాలు జరిగాయనీ, తత్ఫలితంగా వచ్చిన కొన్ని ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయనీ, ఇంకా తుదినిర్ణయం జరుగలేదనీ వివరించారు.

ధవళేశ్వరంవద్ద రెగ్యులేటర్: పోలవరంవద్ద రిజర్వాయరు

ఉభయగోదావరి జిల్లాల రైతుల అభ్యర్థన

విశాఖ, ఉభయ గోదావరులు, కృష్ణా—గుంటూరు జిల్లా భూభాగాలలో ఏప్రిల్ మే నెలలో సూర్యుని వేడిమి ఎక్కువ. దీనికి భూమి కాగి ఒక నవపోషక్తి ఏర్పడుతుంది. తదనంతరం వర్షాలు కురిసి భూమి చల్లారక పూర్వమే జూన్ 1 నుంచి 15 తేదీ లోపులో వేసవరి నారుతో సాగు చేస్తారు. అలా సాగు అయిన భూములలో ఎకరాకు రెండు టన్నులు పండుతుంది. నారు మదిరి, వర్షములు ఆవిరి పోయిన తదుపరి అంటే జూన్ 16 నుంచి జులై 16 లోపు సాగు అయినప్పుడు ఎకరాకు ఒక టన్ను చొప్పున, 16 జులై నుంచి ఆగస్టు 16 వరకు సాగు అయిన ఎకరాకు అరటన్ను పంట వస్తున్నది.

కృష్ణా గోదావరి నదులకు ఆనకట్టలు మాత్రమే ఉన్నాయి. పాత నీరు నిలువజేక, కొత్త నీరు జులై—ఆగస్టు నాటికి వచ్చినప్పటికి, మే 15 న వర్షాన వరినారు మురిరి పోతుంది. ఎండాకాలానికి కాగిన నేలలోని "వరరు" వర్షాలకు ఇగిరి ఎకరానికి ఒక టన్ను పండుతుంది. ఈ వాతావరణ స్థితిలో సేద్యంచేసే రైతుకు సాగు ఖర్చు ఎకరాకు 300 రూ. ల వరకు అవుతూ ఉన్నందున నష్టం కలుగకుండా సంరక్షణకు తగిన సొమ్ము సేద్యంలో మిగలడంలేదు.

గోదావరి ఆనకట్ట దిగువను నదీ ప్రవాహంతో సాగు కాడే భూభాగమంతా 15 అడుగుల లోతున వల్లరేడి నేలగా ఉంది. అందువల్ల నీరు ఇంకదు. కొద్దినీరు ఎక్కువ ప్రవాహాలకు ఉపయోగపడుతూవుంది. అనట్టు పైభాగంలో గోదావరి ప్రవాహంలోని భూమి అంతా గులకరాయి, ఇసుక, గరప, పంకర నేలలుగా ఉంది. నీరు విపరీతంగా ఇంకిపోతుంది. అందువల్ల లక్ష ఎకరాల రేగడి నేలకు సరిపోవు నీరు, ఈ మెరక నేలలో సరిపోవు ఎకరాలకు కూడా సరిపోదు.

ఈ డెల్టా ప్రాంతం పల్లపు రేగడినేల అవుటచేత ఒక్క వరి పంటకు మినహా ఇతర సస్యాదులకు వినియోగపడదు. రిజర్వాయర్ల నిర్మాణం కానందున డిశంబరునుంచి ఆగస్టు వరకు మూడువేల క్యూసెక్కుల ఊట ఏటితో మూడు లక్షల ఎకరాలలో రెండవ పంటకు వరి నారుమళ్లు సిద్ధంగా ఉంటాయి. దాని నూటలు, పిల్లిరు పాయింటు బావులు, తెలుపులువల్ల నీటి సౌకర్యం కలిగించుకొని, నాటేజ్జపు పంటనే ఎకరానికి వెయ్యి, రెండు వేలు ఆదాయంతీసే ఆనకట్టపై గ్రామాలు ఉన్నాయి. వీనికి బొబ్బర్లంక, పెండ్యాల, పురుషోత్తపట్టణం, తొర్రిగడ్డస్కీము, నూటాల స్కీములు పూర్తి అయిలు జరిగే వరికి 50 వేల ఎకరాలకు ఇక్కడ నల్ల నీరు వస్తాయి అవుతుంది. దీనితో గోదావరి డెల్టాలోని మూడు లక్షల ఎకరాలలోని రెండవ పంట ఖచ్చితమై పోతుంది. గోదావరికి కొత్త నీరు వచ్చేదాకా నారుమళ్లకు నీరు ఉండదు. దీనివల్ల 12 లక్షల ఎకరాలు ఎబ్బందుతుంది. ప్రధమపంట 12 లక్షల టన్నులకు గాను సగం అంటే ఆరు లక్షల టన్నులు మాత్రమే పండుతుంది. అంటే మొదటి పంటలో ఆరు లక్షల టన్నులు, రెండవ పంటలో మూడు లక్షల టన్నులు మొత్తం తొమ్మిది లక్షల టన్నుల పంటకు ఈ అయిదు స్కీములవల్ల హాని కలుగును.

ఇప్పుడు విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీకిగాను గోదావరినుంచి నీటిని సప్లయి చేయడానికి మేధావులు ఒక పంపింగు స్కీమును సూచిస్తున్నారు. డిశంబరునుంచి ఆగస్టు వరకు ఎనిమిది మాసాలలో గోదావరి ఊట ప్రవాహం 3,000 క్యూసెక్కులు. పోలవరంనుంచి విశాఖకు 120 మైళ్ల కాల్వ త్రవ్వితే, ఇది గులకరాళ్ల ప్రాంతం అగుటవలన 5,000 క్యూసెక్కుల నీరు ఆ కాల్వలోనికి పంపింగుచేసినప్పుడు, కొంత నీరు మార్గంలో ఇంకిపోగా శేషించిన నీరు 1,000 క్యూసెక్కులు మాత్రమే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి చేరుతుంది.

అంటే ఆనకట్ట ఎగువ ప్రాంతాలకు నీరివ్వలేక పంజారు చేసిన అయిదు స్కీముల వలన, విశాఖకు సప్లయికి ఇప్పుడు తలపెట్టిన పంపింగ్ స్కీము వలన ఆనకట్ట పంపసాగులోవున్న 12 లక్షల ఎకరాలలో మొదటిపంట, మూడు లక్షల ఎకరాలలోని రెండవపంట పూర్తిగా దెబ్బతిని పోగల ప్రమాదం ఉంది. ఇది గోదావరి డెల్టా ప్రాంత స్థితి.

రాష్ట్ర ప్రభుత్వంవారు కృష్ణానది ప్రాంతంలో మొత్తం 284 కోట్ల ఖర్చు చేసే పథకాలు అమలు జరుపుతున్నారు. అందులో తుంగభద్ర ఆనకట్ట (50 కోట్లు) ఎగువకాల్వ (25 కోట్లు) దిగువ కాల్వ (25 కోట్లు), కె. సి. కాల్వ, నుంచేరుల ఆనకట్ట (6 కోట్లు) శ్రీశైలం ప్రాజెక్టు (44 కోట్లు) కృష్ణా బ్యారేజి (నాలుగు కోట్లు) నాగార్జునసాగర్ (130 కోట్లు) ఉన్నాయి. కాని గోదావరి నదీ ప్రాంతంపట్ల ప్రభుత్వ నిరసతో, నిర్దయతో వ్యవహరిస్తున్నది. ఈ ప్రాంతానికి ఉపయోగపడే రామపాదసాగర్ పథకం 1949 లోరద్దు అయింది. 1955 లో రామపాదసాగరం అమలు జరుపుతూనున్నారు. తొమ్మిది సంవత్సరాలు గడిచినా అది జరగలేదు. మూడు పంచవర్ష ప్రణాళిక లలో" జరిగిపోయిన, ఈ నడుమల వరదల వల్ల ఇంతవరకు విశాఖ, ఉత్తర గోదావరి, కృష్ణా జిల్లాలకు సంభవించే వరదల నష్ట నివారణ అవుతుంది.

పోలవరం—విశాఖ కాల్వ 120 మైళ్లు ఉంటుంది. ఈ కాల్వకు పశ్చిమంగా 30 మైళ్లలోవున్న తూర్పు కనుమలలో ఇనిజ సంపత్తి సమృద్ధిగా ఉంది. వీని వినియోగానికి పెక్కు భారీ పరిశ్రమలను 120 మైళ్ల పొడవున ప్రారంభించవచ్చును. విశాఖపట్టణం నుండి రాజమండ్రివరకు పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది.

ఈ స్కీములకుతోడు కృష్ణా జిల్లాలో కోటి రూపాయల ఖర్చుతో బుడమేరు, రామిలేరు, తమ్మిలేరు, కొల్లేరు పథకం, ఉప్పుటేరు స్కీమును పశ్చిమ గోదావరిలో గుండేరు, ఎర్రకాల్వ, రాళ్లపడుగు స్కీము, తూర్పు గోదావరిలో ఏలేరు, పంప—తాండవ స్కీములు, విశాఖలో వరహా, శారద నదుల వరదల నివారణకు మధ్యరకం పథకాలను కూడా అమలు జరపడం అవసరం.

ఇవన్నీకాక గోదావరిని కావేరితో కలపాలనే సూచన ఒకటి ఉంది. దీనికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి ముఖ్యత్వం ప్రకటించారు. దీని భావము గోదావరి—ఇచ్చంపల్లి రిజర్వాయరును జాతీయ ప్రణాళికగా తీసుకొని, గోదావరి జలాలను గోదావరి దిగువ ప్రాంతవాసుల ఉపయోగానికేకాక, తమిళనాడుకు కొనిపోవాలనే ప్రయత్నం కనిపిస్తున్నది. ఈ విషయంలో రాష్ట్ర వాయకులు, రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా ఉండటం అవసరం. (ఉభయ గోదావరి జిల్లాల రైతులు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి సమర్పించిన విజ్ఞాపనపత్రంలోని భాగాలు ఈ వ్యాసం. —సం.]

లేఖలు

మేడికుర్తి ఫిర్కాలో జీతాలులేని ఉపాధ్యాయులు

అర్యా, కరికిరి బ్యాకు రద్దు కావడముతో వాయల్పాడు సమితికి చేరిన మేడికుర్తి ఫిర్కా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు నాలుగు మాసములుదాటి ఐదవ మాసము ప్రవేశించినప్పటికిని ఇంతవరకు జీతములు ముట్టలేదు. ప్రతినెల జీతములు సక్రమముగా వచ్చినప్పుడే కుటుంబ పోషణ భారమగుటచే అప్పులు నిల్వ ఉంటున్నవి. ఇదు వెలలుగా జీతములు రాలేదంటే ఎవడు వోర్చుకోగలడు? ఈ ఫిర్యాకు సంబంధించిన ఇన్స్పెక్టరు వారిని అర్థించగా వారము రోజులలో అప్పనిసరిగా జీతములు ఒప్పాడా చేయించెదనని సుమారు మూడు వారములుగా వాగ్దానములు చేస్తున్నారు. కాని ఫలితము శూన్యము. ఈ లేదీలకు కూడా ఫండ్సు అడ్జస్టు కాలేదని విని గుండెడగ పుట్టినది. కన ఇందుకు బాధ్యులైన అధికారులు తగు శ్రద్ధ వహించి వెంటనే మా జీతములు పూర్తిగావంపి మా కష్టములు బాపెదరని మిక్కిలి ఆశిస్తూ ఉన్నాము.

ఉపాధ్యాయబృందము, మేడికుర్తిఫిర్కా.

* * *

గుండాల కనుమవంక

అర్యా, చిత్తూరు జిల్లాలో గుండాల కనుమ వంకకు వ

విజయవాడ గృహదహనాల కేసు :

జూన్ 12 తెల్లవారగట్లపోతరాజు, రామచంద్రరాజుల సంచారం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 16: "జూన్ 12 వ తేదీ తెల్లవారగట్ల నేను చర్చిముందు రోడు ఎక్కి రైలుస్టేషనువైపు వెళ్లుతుండగా ఇళ్ళు కాలుతున్నాయన్న కేకలు వినిపించాయి. అప్పుడు నా వైపు ముగ్గురు పరుగెత్తుకుంటూ వచ్చారు. వారిలో ఒకరిని ఉప్పల పాటి రామచంద్రరాజును గుర్తుపట్టాను" అని సాక్షి శ్రీ జాకోబ్ నేడు ఇక్కడ స్పెషల్ అసిస్టెంట్ సెషన్సుజడ్జి కోర్టులో చెప్పాడు.

అదేరోజు తెల్లవారగట్ల బందరు బెజవాడ రైల్వే కెబిన్ క్రాసింగ్ వద్ద పోతరాజు నిల్చొని వున్నాడనీ, అప్పుడు ముద్దాయి రామచంద్రరాజు రైలు కట్టవెంబడి వచ్చాడనీ, వారిద్దరు తన లారీ వెనుకవైపున రోడ్డు వెంబడి వెళ్లిపోయారని సాక్షి శ్రీ చలసాని పూర్ణచంద్రరావు చెప్పారు.

విజయవాడలోని ఫెజ్జోనీపేట గృహదహనాల కేసు మూడవ రోజు విచారణను స్పెషల్ అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి శ్రీ సి.వి.అవధాని నేడు కొనసాగించారు.

నిన్న ఆనంపూర్తిగా జరిగిన ప్రాసిక్యూషన్ నాలుగవ సాక్షి పాచా వర్మయ్యను 2,3 ముద్దాయిల న్యాయవాది శ్రీ కె.వి.ఎస్.ఎన్ ప్రసాదరావు క్రాస్ ఎగ్జామినేషన్ చేయడంతో నేడు విచారణ ఆరంభమైంది.

న్యాయవాది ప్రశ్నలకు సాక్షి ఇలా జవాబులు ఇచ్చాడు వాకు వాడార్‌రోడ్డు తాళ్ళయిదు మేజిస్ట్రేటు కోర్టు వద్దకు రమ్మని నాతో చెప్పిన పోలీసు జవాన్‌ను గుర్తుపట్టలేను. నిలు కిట్టినప్పుడు పారిపోతున్న ఇళ్ళను పుక్కటలోను, ఒకరు పొడుగు చేతుల చొక్కా తొడవడం లాల్సీ వేసుకున్నాడని సబ్‌ఇన్‌స్పెక్టరు ఎన్ను విచారించినప్పుడు చెప్పాను. మట్టుప్రక్కల వారు నన్నింతా గాబ్జాపడకుండుంటూనున్న ఉద్దేశంతో ముదాయిలను నేను అవలు మాడకుండానే ఈ సాక్ష్యం ఇచ్చినట్లు. ఆనగల నిజంకాదు నాకు కమ్యూనిస్టులపై కోపం అన్న విషయంకూడ నిజంకాదు.

5 వ సాక్షి విచారణ

అనంతరం 5వ సాక్షి చీర్లా వెంకటేశ్వర్లు (పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ రామచంద్రయ్య ప్రశ్నలకు ఇలా జవాబులు ఇచ్చాడు "నాది విజయవాడ ఫెజ్జోనీపేటలో పాంత ఇల్లు ఉంటే నా ఇల్లు చుట్టుప్రక్క ఇంటికి తూర్పున 20—30 గజాల దూరంలో ఉంది. 5వ ముద్దాయి అచ్చన్నను ఎరుగుదును. ఆమెది మా పేటయే. ఆమె ఇల్లు నా ఇంటికి గజం దూరం నేను రైల్వే లోకోషెడ్‌లో ఇంజన్ క్లీనర్‌గా పనిచేస్తున్నాను ఈ పని 5 సంవత్సరాలనుండి చేస్తున్నాను నాకు జీతం నెలకు రు 90లు. మూడు నెలల క్రితం ఫెజ్జోనీపేటలో ఇల్లు ఇతర ఇళ్ళు కాలిపోయాయి అంతక్రితం రోజు (11వ) మధ్యాహ్నం 2 గంటలకు బ్యూటికి వెళ్లి రాత్రి 10 గంటలకు ఇంటికి తిరగివచ్చాను అప్పుడు తివ్రతర్యత, మా ఇంటి ముందు చర్చికి పైన ఉన్న ఖాళీ స్థలంతోపాటు కూన్నాను అప్పటికి 3 వారాల క్రితం నా భార్య పుట్టింటికి వెళ్లింది. ఇంట నేను ఒక్కడినే యున్నాను. మా ఇంటిముందు నేను, బత్తుల సీరపంహారావు, ఇమాంబీ అనే బూబమ్మ, ముద్దాయి భర్త జీవం తీరి ఎండుకున్నారు మూడవ సాక్షి మందరిలాపుని ఎరుగుదును అతను నారియ్యపాకలో పడుకున్నాడు. అది మా ఇంటికి ఒక గజం దూరంలో ఉంది తెలవారగట్ల 5— 5—30 పాంతంలో ఇళ్లు కాలిపోయాయన్న కేకలు వినిపించి, లేచాను. లేచేసరికి నా ఇంటిముందు వసారా మండుతోంది. అప్పుడు ఇంట్లోకి చొరబడి ఒక టంకంపెట్టెను తీసికొని, చర్చి గేటుకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలోనికి వెళ్లాను, మిగత సామాను ఏదీ తెచ్చుకోలేకపోయాను. నా ఇల్లు సొంతం కాలిపోయింది. ఆ రోజున ఆ పేటలో సుమారు 150 ఇళ్లు కాలిపోయాయి. దరిమిలా నన్ను సబ్‌ఇన్‌స్పెక్టరు విచారించారు 4 రోజుల తర్వాత సి ఐ డి ఇన్‌స్పెక్టరు విచారించారు.

మొదటి ముద్దాయి న్యాయవాది క్రాస్ పరీక్ష చేయలేదు 2,3 ముద్దాయిల న్యాయవాది శ్రీ ప్రసాదరావు అడిగిన ప్రశ్నలకు సాక్షి ఇలా చెప్పాడు. "నేను లేచేసరికి నా ఇంటికి ఎన్ని అడుగుల కాలాయో చెప్పలేను. నేను మంటలు చూశాను. అప్పుడు నేను చూసిన మంట ఒక తాటాకు మంటవేస్తే ఉండేటంత ఉంది.

"మా ఇంటివద్ద చర్చి 30 గజాల దూరంలో ఉంది. రెండవ చర్చి పంద గజాలలో ఉంది. ఈ రెండు చర్చిలకు మధ్య ఉన్న రోడ్డుకు చర్చిరోడ్డు అనరు. దానికి పేరు లేదు. మా ఇంటి పడమరగా ఉన్న రోడ్డు పేరు నాకు తెలియదు. ఆ రోడ్డుపూర్తాసందు పేటనుంచి రైలుకట్టకు వెడుతుంది. రైలుకట్ట ప్రక్క ఇప్పుడు మోరాలోలు పేరు ఉంటుంది. అక్కడి నీళ్లలో 4—5 గజాలు నడవారి. రోడ్డు దాటి నీళ్ళలో నడవివెడితే రైల్వే కటకటాలు అడ్డులేవు రైలుకట్ట ప్రక్క నీరు ఉండే ప్రదేశం 25 గజాలు అనడం నిజంకాదు. అక్కడ మురుగునీరూ ఉంటుంది. వర్షం నీరూ ఉంది. అక్కడినుంచి నీరు ఏలూరు కాల్వ వరకు ఉంది. అంటే రైల్వే గేటువరకు అని అర్థం. గేటు దాటాక ఆరుమగుల ఎత్తున రైల్వే కుంకీలు ఉన్నాయి. నా ఇంటినుంచి పప్పుల కంపెనికి వెళ్ళే రోడ్డుకు మూడు అడ్డ రోడ్డులున్నాయి. ఆ మూడు రోడ్లకు పేరు కూడ తెలియదు."

ప్రాసిక్యూటర్ పునః పరీక్ష చేయగా రైలుకట్టప్రక్క వేసికాలంలో నీరుండదని సాక్షి చెప్పాడు.

6-వ సాక్షి కథనం

తర్వాత ఆరవ సాక్షి చెన్నా బాలోజ్ ప్రాసిక్యూషన్ ప్రశ్నలకు ఇచ్చిన జవాబులలో ఇలా పేర్కొన్నారు : "నేను ఫెజ్జోనీ పేటలో ఉంటున్నాను. నా ఇల్లు వెడల్ప వెంకటేశ్వర్లు ఇంటివద్ద రోడ్డుకు సుమారు 80 గజాల దూరంలో ఉంది. అరోడ్డులోనే నా ఇల్లు ఉంది. ఆ రోడ్డునుంచి రైలు కట్టకు వెడుతూంటే ఎడమచేతి ప్రక్కగా నా ఇల్లు ఉంది. నా ఇంటినుంచి వడల్ల వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లడానికి పూర్తు సందంపేట వైపు వెళ్లాలి.

"నేను భాస్కరరావుపట్ల పనిచేస్తున్నాఆయన రైల్వే ప్లాట్‌ఫారంపై కాఫీ, టిఫిన్‌లు బండిలో అమ్ముతారు.

"మా పేటలో ఇళ్ళుకాలి ఇప్పటికి దాదాపు మూడు నెలలు అయింది. జూన్ 12వ తేదీ తెల్లవారగట్ల సైరన్ కూసినప్పుడు (4—4—30)లేని మా షావుకారుగారి ఇంటికి వెళ్లాను. ఆయన ఇల్లు పప్పుల కంపెనీవద్ద. మా షావుకారిని లేపి, స్టేషనులో భద్రరావు గారికి ఇవ్వేందుకు పంచదార తీసికొన్నాను. భద్రరావు నుంచి కాఫీ-టెండరు పంచదారలో మ్మిశ్రమాలు బయలుదేరాను. భాస్కరరావు ఇంటనుంచి ఖాళీస్థలంగుండా చర్చిముందు రోడ్డు ఎక్కాను. మేం రోడ్డు ఎక్కిన చోటుకు చర్చి గేటు 80 గజాల దూరంలో ఉంటుంది. నేను రైలుకట్టవైపునుంచి చర్చిముందు రోడ్డు ఎక్కాను. ఆ రోడ్డు మీదుగా పూర్తానందపంపేట వైపు వెడుతున్నాను. నేను రోడ్డు ఎక్కి సుమారు 25 గజాల దూరం వెళ్లేసరికి ఇళ్లు కాలుతున్నాయని కేకలు వినిపించాయి. చీదర్ల వెంకటేశ్వర్లు ఇంటవైపు మంటలు కనిపించాయి

"నేను గబగబా పడుతూ వెడుతూండగా ఆ రోడ్డుమీదనే నా వైపు ముగ్గురు మనుష్యులు పరుగెత్తుకుంటూ వచ్చారు. ఆ ముగ్గురిలో ఇద్దరు నాకు తెలియదు. కాని ఒకరిని ముద్దాయి ఉప్పలపాటి రామచంద్రరాజుగారినిగుర్తుపట్టాను.(ముద్దాయిని కోర్టులో సాక్షి గుర్తించాడు). ఆ ప్రదేశంలో విద్యుత్ లైటు వెలుగుతూ ఉంది. తెలతెల వారుతున్నందున లైటు లేకపోయినా నేనాయనను గుర్తుపట్టగలను. అప్పుడాయన పైజామా, పొడుగు చేతుల చొక్కా వేసికొన్నారు. వర్లోకాయనలాల్చీపైజామా, మూడో ఆయన కాకీ నిక్కరు, బనీను వేసికొన్నారు. రామచంద్రరాజుగారిని అంతక్రితం ఎన్నికల ముందు 4—5 పార్లు చూశాను. ఆయన కమ్యూనిస్టుపార్టీకి చెందినవారు. మిగతా ఇద్దరినీ నేను అదివరకు ఎప్పుడూ చూడలేదు. నేను వారిని గుర్తుపట్టలేను

రామచంద్రరాజుపై సాక్షి జాకోబ్ అనుమానం

"ఆక్కడినుంచి పరుగెత్తుకుంటూ నా ఇంటికి వెళ్లాను. నా ఇల్లు కాలలేదు. స్టేషనుకు పంచదారను తర్వాత తీసికొని వెళ్లి, భద్రరావుకు ఇచ్చాను. ఈ సంగతులు 4 రోజుల వరకూ ఎవరికీ చెప్పలేదు. నాలుగు రోజుల తర్వాత ఈ విషయం లోట సుబ్బారావుతో చెప్పాను. ఆ రోజు సాయంకాలం సి ఐ డి ఇన్‌స్పెక్టర్ నన్ను చర్చివద్దకు కాన్‌స్టబులుద్వారా పిలిపించాడు. ఆయన నన్ను విచారించారు. మేజిస్ట్రేటుగారివద్ద తర్వాత స్టేట్‌మెంట్ ఇచ్చాను".

క్రాస్‌పరీక్షకు జవాబు

మొదటి ముద్దాయి న్యాయవాది శ్రీ ఎస్. వి.ఎల్.నరసింహం క్రాస్‌పరీక్షలో సాక్షి ఇలా చెప్పాడు : "నూకతోటి సుబ్బారావును నేను పుట్టినప్పటినుంచీ ఎరుగుదును. సుబ్బారావు బాడ్మింటన్ బాట్సును గెల్ అల్లుతాడు. ఆయనకూడా ఫెజ్జోనీపేటలోనే ఉంటున్నాడు. మా పేటలో ఎ.పి. క్లబ్ ఉంది. దీనిలో నేను సభ్యుడినే.

"సాక్షి చింతపల్లి సుందరరావు క్లబ్‌లో సభ్యుడే కాదు తెలియదు. పాచా చుర్యయ్య బీదర్ల వెంకటేశ్వర్లు కూడ సభ్యులుకారు. నూకతోటి సుబ్బారావు సభ్యుడా కాదు తెలియదు. క్లబ్ ప్రెసిడెంటుకో కాపల్లి జానియస్ అనే ఆయన క్లబ్‌కు గౌరవాధ్యక్షుడుగా శ్రీ పి.ఎస్.రాజు లేరు. క్రిస్టియన్ పండుగకు, జనవరి 1కి అక్కడ డ్రామాలు వేస్తారు. ఆ ఉత్సవాలకు రాజు గారిని అప్పాలనించరు.

"కొత్త చర్చినుంచి పప్పుల కంపెనికి కంకరరోడ్డు ఉంది. ఈ రోడ్డు రైల్వే గేటుకు వెళ్లే రోడ్డులో కలుస్తుంది. పప్పుల కంపెనీ రోడ్డుపక్కనే ఉంది. రైల్వే గేటుకు వెళ్లే రోడ్డుపక్కన భాస్కరరావు ఇల్లు ఉంది. రైల్వే లైనుకు, భాస్కరరావు ఇంటికి మధ్య రోడ్డులేదు. భాస్కరరావు ఇంటినుంచి దాదాపు 35 గజాల దూరం నడచి రోడ్డు ఎక్కాడు. ఈ రోడ్డు చివర రైల్వే లైనుకు మధ్య 15—20 గజాల మైదానం ఉంది. ఈ మైదానంలో వేసవి కాలంలో నీళ్లు ఉండవు. అక్కడ గుంటలు ఉంటాయి. వర్షాలలో అక్కడ నీళ్లు ఉంటాయి. రైల్వేస్టేషనునుంచి రావడానికి ఇది దగ్గర దారి కాబట్టి ఈ త్రోవలో జనం నడుస్తూంటారు. స్టేషన్‌నుంచి రావాలంటే రైలుకట్ట దాటాలి. ఈ త్రోవ నడవడానికి వీలులేనిది, అనది త్రోవలో జనం నడవరని అనడం నిజం కాదు.

"భాస్కరరావు ఇంటికీ, పప్పుల కంపెనీ రోడ్డుకు మధ్య ఎన్ని ఇళ్లున్నాయో నాకు తెలియదు. అసెంబ్లీ ఎన్నికలకు రెండవ ముద్దాయి రామచంద్రరాజు మా పేటలో మీటింగులలో మాట్లాడినప్పుడు చూశాను. నేను ఎన్నికలలో కాంగ్రెసుపార్టీకి పనిచేశాను నేనక్కడ నివసించడం నిజంకాదు."

అనంతరం 2,3 ముద్దాయిల న్యాయవాది ప్రాసిక్యూటరుకు ఇలా పేర్కొన్నారు : "పాత చర్చికి నా ఇల్లు రైల్వే లైనుకు పై 15 గజాల దూరంలో ఉంటుంది. మా ఇంటినుంచి భాస్కరరావు ఇంటికి వెళ్లడానికి నేను వెళ్లిన దవగాక, ఒక రోడు ఉంది. మా ఇంటినుంచి పప్పుల కంపెనీకి 1½ ఫర్లాంగుల దూరంలో సిమెంటు రోడ్డు ఉన్నాయి.

"పప్పుల కంపెనీనుంచి మా ఇంటికి రావడానికి నూడు అడ్డ రోడ్డు ఉన్నాయి. ఈ కంపెనికి మా ఇంటినుంచి మెయిన్‌రోడ్డు మీదుగా పైన దూరమీదనుంచి వెళ్లడం దగ్గర

"మా షావుకార భాస్కరరావును డ్యూటీకి లేపడానికి ప్రతిరోజూ వెడతాను పంచదారకూ వెడతాను 12 వ తేదీన నేను ఆయన ఇంటికి పంచదారకోసం వెళ్లానుకాని లేపడానికికాదు. నేను ఇప్పుడు ఆయనవద్ద పని చేయడంలేదు. ఆయన దగ్గర నేను మానివేసి 5 నెల అయింది. తాను భాస్కరరావువద్ద నెల రోజుల క్రితమే మానివేసానని సాక్షి మరల తెలిపాడు.

భాస్కరరావు ఇంటినుంచి రైల్వే లైను వరకు దిబ్బలు ఉన్నాయి. అయితే నడవే వీలుంది. నేను చర్చిముందు రోడ్డునుంచి దిగి పైదారం ద్వారా భాస్కరరావు ఇంటికి వెళ్లాను. ఇప్పుడు ఈ పైదారంలో తొడలోతు నీరు ఉన్నదేమో నేను చూడలేదు. వర్షాలు ఉన్నప్పుడు ఇక్కడ నీళ్లు చేరుతాయి. ఆ పేటలోని ముదుగునీరు అటే వెడుతుంది నడవడం విజయవాడ పై దారంద్వారా వర్షకాలంలో జనం వెళ్లరు భాస్కరరావు ఇంటినుంచి చర్చి రోడ్డుకు రావడానికి మధ్యలో ఆరు అడ్డ రోడ్డున్నాయి ఈ అడ్డరోడ్డ ద్వారా బాట్టిన్ను పాతెంపెళ్ళి, అక్కడినుంచి మా ఇంటికి రావచ్చు.

'నాకు ప్రత్యేకం మస్తరులేదు. షావు కార్లు పేర్లు మాత్రం మస్తరులో ఉంటాయి. నాకు రోజువారీ కూలి ఇస్తారు. మ షావు కార్లు టిఫిన్, కాఫీలు ఐ. ఆర్. రూం నుంచి తెస్తారు. మాతోపాటు మా షావు కారు కూడ బండిపిత్తూ, కాఫీ పలహారాలు అమ్ముతాడు. షావుకారు డ్యూటీకి వచ్చినట్లు పంతకం పెట్టాలి. ఆయనకు సాయంకాలం కమిషన్ ఇస్తారు. భాస్కరరావు లాంటివారు స్టేషనులో 20 మంది షావుకార్లున్నారు. వీరందరికీ మస్తరు ఉంటుంది. వీరు డబ్బు కడితే ఐ ఆర్ రూం వారు నరకు నన్నుయి తేస్తారు కమిషను ఏ రోజుది ఆ రోజే ఇస్తారు మా షావుకారు వద్ద నేను ఒక్కడినే పని చేస్తున్నాను ఏ షావుకారువద్దనయినా పనిచేసే కుర్ర వాళ్లు ఎవరికీ మస్తరు లేదు. నన్ను ఉద్యోగం నుంచి తీసివేసి సంవత్సరం అయిందనడం నిజం కాదు.

"గడచిన క్రిస్టమస్ పండుగనాటి ఉత్సవంలో ఎ. సి. క్లబ్‌లో ప్రయాజులు ఎవరు ఇచ్చినదీ తెలియదు. ఆ క్లబ్‌కు కోపెల్ల జానియర్ శ్రకటరీ. ఇప్పుడు నేను భోగ్గు అమ్ముతున్నానడం నిజంకాదు. నేను కూలి పని చేసి కొంటున్నాను. నాకు ఇల్లు ఉంది కాని స్థలం మాత్రం సొంతంకాదు.

"ముద్దాయి రామచంద్రరాజు పేరును ఎన్నికల సమయంలో విన్నాను. ఆయన మా పేటల పోటీ చేయలేదు కొత్తపేటలో ముని సిపల్ ఎన్నికలలో పోటీ చేశాడు ఆయన ఎన్నికల సందర్భంగా కొత్తపేటలో ఎన్ని మీటింగులు పెట్టారో తెలియదు పోతరాజు గారు ఎన్నికలలో నిలబడ్డప్పుడు మా పేటలో మీటింగులు పెట్టారు ఆ మీటింగులకు నేను వెళ్లాను ఈ మీటింగులుపెట్టి రెండు సంవత్సరాలు అవుతుంది ఆ మీటింగుకు వచ్చిన వారందరిపేర్లూ నాకు తెలియదు. ఇళ్ళు కాలిపోయిన సందర్భంలో అనుమానం వచ్చి, ఆయన పేరును గుర్తుంచుకున్నాను. ఇళ్లు కాలిన రోజున ఆయన, మరిద్దరూ పారిపోతూండగా చూడడంవల్ల నాకు అనుమానం కలిగింది. ఈ అనుమానం విషయం 4 రోజుల తర్వాత నూకతోటి సుబ్బారావుకు చెప్పాను సుబ్బారావుకు, నాకు సేపాంకాదు. ఈ సంగతిని ఇన్‌స్పెక్టరుకు, మేజిస్ట్రేటుకుతప్ప ఎవరికీ నా చెప్పలేదు. నాకు భయంపుట్టి ఈ అనుమానం సంగతి నేను ఎవరికీ నా చెప్పలేదు. పేరు చెప్పకుండా, ఎవరో పరుగెత్తుకు పోతున్నారని కూడా అనలేదు. ఇళ్లు తగలబడి పోయిన తర్వాతనే నాకు భయం వేసింది. ఇప్పటికీ భయం పోలేదు. సుబ్బారావుతో చెప్పినప్పుడు భయం పోలేదు పరుగెత్తిపోయిన తర్వాత ముద్దాయిని చూడడం ఈ కోర్టులోనే. మధ్యలో అతనిని చూడలేదు.

తనపైసారా కేసులులేవనిసాక్షి

"బొగ్గు దొంగతనం చేశానని రైల్వే మేజిస్ట్రేటు కోర్టులో కేసులున్నాయనడం నిజంకాదు. నాపై టపుస్ మేజిస్ట్రేట్ కోర్టులో సారా కేసులు ఏమీలేవు. మంచి ప్రవర్తన కలిగి ఉంటానని అక్కడ రెండు సంవత్సరాలకు బాండు ఇచ్చానడం సరి కాదు. నా షావుకారు ఇంటికి పంచదార కోసం వెళ్లవలసిన పని లేదనడం నిజం కాదు. ఫెజ్జోనీపేటలోని ఆంధ్ర క్రిస్టియన్ క్లబ్ సభ్యులంతా కాంగ్రెసువారే ననడం నిజంకాదు. నేను కమ్యూనిస్టుపార్టీ వ్యవరేకి ననడం కూడ నిజంకాదు. నేను అప్పుడప్పుడు కమ్యూనిస్టుపార్టీ సోస్టర్లను అంటిపోస్తాను."

పబ్లిక్ ప్రాసిక్యూటరు పునఃపరీక్ష చేయగా ఎ. పి. క్లబ్‌కు మతంకోసం పెట్టు కొన్నదేనని సాక్షి చెప్పాడు. రోజుకు ఒకరు పంటకు స్టేషనులో బందిని నడుపుతారని కూడా సాక్షి చెప్పాడు. ఐ ఆర్ రూమ్ వారు పంచదార కూడ సప్లయి చేస్తారు కాని వారివద్దకి అది చాలనందున అధికంగా పంచదారను తీసుకుని వెళ్లమని సాక్షి అన్నాడు. అధిక పంచదారను తీసుకుని వెళ్ళడానికి సంబంధించి పునఃపరీక్షకు డిఫెన్స్ న్యాయవాది శ్రీ కె.సాంబరావు అభ్యంతరం చెప్పారు కోర్టువారు ఈ అభ్యంతరాన్ని కూడ రికార్డు చేశారు

శ్రీ ప్రసాదరావు మరల ప్రశ్నించగా తన సాక్షులకు ప్రత్యేకం పంచదార పర్మిట్ లేదని కె. ఆర్. రూమ్ వారిచ్చిన పంచదార తప్పుడుబ్బులు మిగిలిపోతుందనీ, దీనిని ఇంటికి వెళ్ళి మరల అవసరాన్నిబట్టి తీసుకు వెళతానని సాక్షి చెప్పాడు.

7 వ సాక్షి కథనం

తరువాత ఏడవ ప్రాసిక్యూషన్ సాక్షి సుబ్బంపల్లి భాస్కరరావు ప్రాసిక్యూషన్ ప్రశ్నలకు ఇలా జవాబులు చెప్పాడు. "నాది బెజవాడ ఫెజ్జోనీపేట. నా ఇల్లు పప్పుల కంపెనికి పడమరగా 50 గజాల దూరంలో రైలు కట్టకు ఎదురుగాఉంది. చర్చి ముందు వెళ్లే రోడ్డు ఉత్తరపు చివరకు నా ఇల్లు 50 గజాల దూరం ఉంటుంది. నేను బెజవాడ రైల్వే ప్లాట్‌ఫారంపై కాఫీ, టిఫిన్ వెండరును. నేను ఈ కాంట్రాక్టును 3 సంవత్సరాల క్రితం తీసుకున్నాను. నేను కాఫీ, టిఫిన్ అనే వి. ఆర్. ఆర్. రూంవద్ద కొని, తోపుడు బండిలో పెట్టుకొని ప్లాట్‌ఫారంపై తిరుగుతూ అమ్ముకుంటాం. ఆ బండిని వి. ఆర్. ఆర్. వారు సరఫరా చేశారు. ఆ బండికి భద్రరావు అనే ఆయన కూడ ఉన్నాడు. ఇద్దరమూ చెరొక రోజునా అమ్మకాలు చేస్తాం. తెల్లవారగట్ల 4 గంటలనుంచి రాత్రి 10 వరకూ అమ్ముతాం. వాకు భూపాయకు 10 పైసల వంతున కమీషన్ ఇస్తారు. రోజుకు నాకు సుమారు రు. 6 నుంచి 7 వస్తుంది. నావద్ద ఇద్దరు పనివాళ్లు ఉన్నారు. పెన్నాం జాకోబ్ (సాక్షి)ను ఎరుగుదును. అతను నావద్ద సంవత్సరం పని చేశాడు. నెల రోజుల క్రితం మానివేశాడు.

"జూన్ 12 వ తేదీన తెల్లవారగట్ల ఫెజ్జోనీపేట కాలిపోయింది. ఆ క్రిందటి రోజు డ్యూటీచేసి 10 గంటలకు ఇంటికి వచ్చి పండుకున్నాను. జాకోబ్ నన్ను ఆ ఉదయం 5, 5—15 గంటల ప్రాంతంలో లేపాడు. నావద్దనుంచి పంచదారను భద్రరావుకు ఇవ్వడానికి తీసుకు వెళ్లాడు. అంత క్రితమే రోజు వి. ఆర్. ఆర్. వారు ఇచ్చిన పంచదార చాలనందున, భద్రరావునుంచి తీసుకున్నాను. ఆ బాకీ తిర్చేందుకు జాకోబ్ ద్వారా పంచదార పంపాను. వి. ఆర్. ఆర్. రూం వా రిచ్చిన పంచదారలో ఎప్పుడయినా మిగిలే దానిని ఇంటికి తెచ్చుకుంటాం.

"జాకోబ్ వెళ్లిన అరగంట సేపటికి ఇళ్లు కాలుతున్నాయన్న కేకలు వినిపించాయి. ఇంటినుంచి రైలుకట్ట ప్రక్కకువెళ్ళి చూడగా చర్చివైపునుంచి మంటలు రావడం చూశాను.

"మా ఇంటినుంచి చర్చి ముందు రోడ్డుకు వెళ్లేందుకు ఆరోజున త్రోవ ఉంది. మా ఇంటికి, రైలు కట్టకు మధ్య ఖాళీ స్థలం ఉంది. రైల్వే రైలుకు ఆనుకుని విజయవాడ—ఆకిరిపల్లి రోడ్డు దగ్గరనుండి చర్చి రోడ్డువరకు ఖాళీ స్థలం ఉంది."

జూన్‌లో వర్షాలవిషయం తెలియదు

మొదటి ముద్దాయి న్యాయవాది శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహం క్రాస్ పరీక్షలో సాక్షి ఇలా చెప్పాడు. "జూన్‌లో వర్షాలు కురుస్తాయో, లేదో చెప్పలేను. మా ఇంటి ముందు ఖాళీ స్థలం రైల్వేవారికీ, ప్రయాణీకులు వ్యక్తులకు సంబంధించింది. ఈ స్థలంలో దిబ్బలు, గుంటలు కూడ ఉన్నాయి.

"కొత్త చర్చినుంచి పప్పుల కంపెనికి వచ్చే రోడ్డుకు నాదార్ రోడ్డు అంటారు. నాదార్ రోడ్డునుంచి రైలు కట్టవైపు ఒక అడ్డరోడ్డు ఉంది. ఈ అడ్డరోడ్డు ప్రక్కనే నా ఇల్లు ఉంది. నాదార్‌రోడ్డునుంచి రైల్వే లైనుకు మా ఇంటి అడ్డ రోడ్డుకు పడమరగా మరో అడ్డరోడ్డు ఉంది. ఇలాగే మూడవ అడ్డ రోడ్డు కూడ ఉంది. దీనికి పడమరగా ఇంకో అడ్డరోడ్డు ఉంది. ఈ నాలుగూతప్ప, చర్చికి తూర్పున నాదార్ రోడ్డుకు మరో అడ్డరోడ్డు లేదు. చర్చికి తూర్పుగా రైలుకట్టకు వెళ్లే రోడ్డు లేదు. పైన నేను చెప్పిన నాలుగు అడ్డరోడ్లూ ఒకదానికి ఒకటి ఎంత దూరంలో ఉంటాయో చెప్పలేను.

భద్రరావు కొత్తపేటలో కాపురం ఉంటున్నాడు. అతనివద్ద పంచదార సేషనీ లోన్ తీసికొన్నాను. అయితే పంచదార పుచ్చుకున్న లేదీ గుర్తులేదు. రైల్వే స్టేషనుకు నేను డ్యూటీ లేనప్పుడు కూడా వెడుతూంటాను. నా వద్ద ఉన్నది రోజువారిగా మిగిలిన పంచదార. భద్రరావువద్ద అప్పు చేసిన పంచదార నా ఇంటివద్ద పంచదార లేదు. భద్రరావుకు పంపిన పంచదార ఎన్ని రోజులు బట్టి మిగిల్చినదో గుర్తులేదు.

"కుర్రవాళ్లను పెట్టుకో గక్కరలేదని వి. ఆర్. రూం మేనేజరు ఆర్డరు ఇచ్చినందున నా వద్ద పని చేస్తున్న జాకోబ్‌ను పని నుంచి తీసి వేశాను. రెండవ కుర్రవాడు పని చేస్తున్నాడు. నాకు కమీషన్‌గా వచ్చిన దాని నుంచే కుర్రవాళ్లకు కూలి ఇస్తాను. ఇలా యిచ్చిన కూలీలకు రసీదులు తీసుకోలేదు. వచ్చే కమీషన్, అయ్యే ఖర్చులకు సంబంధించిన పద్దులు ఏమీ లేవు. మునిసిపాలిటీకి వృత్తి పన్ను కట్టడం గాని, లెక్కలు పంపడం గాని చేయలేదు. జాకోబ్ నా దగ్గర పని చేయలేదని పోలీసువారి మొగలూటాల వల్ల అబద్ధపు సాక్ష్యం ఇస్తున్నానని అనడంలో నిజం లేదు."

తక్కిన న్యాయవాదులు క్రాస్ పరీక్ష చేయలేదు.

8-వ సాక్షి కథనం

తరువాత ఎనిమిదవ సాక్షి చందాపని పూర్ణచంద్రరావు ప్రాసిక్యూషన్ న్యాయవాది అడిగిన ప్రశ్నలకు ఇచ్చిన జవాబులలో ఇలా పేర్కొన్నాడు. "నాది బెజవాడ కృష్ణలంకలో నాకు మూడు లారీలు ఉన్నాయి. నాకు ద్రవయింగ్ రైల్వేస్టేషను ఉంది. కాళేశ్వరరావు మార్కెట్ పక్క హైదరాబాదు రోడ్డు ప్రక్క నాకు కాళేశ్వర లారీ సర్వీసు ఉంది. నా లారీలు అందుబాటులో లేనప్పుడు ఇతర లారీలకు కూడ కిరాయి ఇస్తూ ఉంటాను. మా లారీలు కాక, ఇతరుల నుంచి ఒకటి, రెండు లారీలను వీలుదూరి 1 నుంచి 3 నెలల వరకు కంట్రాక్టుకు తీసికొంటాను

"వెల్దూనిపేటలో సుమారు మూడు మాసాల క్రితం ఇళ్లు తగల బడ్డాయి. అలోజు నా లారీ (ఎ. పి. హెచ్. 36) పందిరాను నుంచి తెల్లవారగట్ల 4—30 ప్రాంతంలో మా ఆఫీసు వద్దకు తిరిగి వచ్చింది. నేను ఆ లారీ వచ్చిన పది నిమిషాలలో దానిని తీసుకొని హనుమంతరాయులు వేసికోవేందుకు ఆకిరిపల్లి బయలు దేరాను. పటాన్ యిజే సాహెబ్ అనే ఆయనకు వెండిన హనుమిడి కాయలు ఆకిరిపల్లి నుంచి విజయవాడకు తీసికొనేందుకు బయలుదేరాను. నాతోపాటు క్లీనరు వీరయ్య నేను వెంకటేశ్వరరావు కూడ వచ్చారు. అతను వెనుక బాడీలో కూర్చుని ఉన్నాడు. ఆ లారీని నేను నడుపుతున్నాను. నేను ఫెజ్జోనీపేట, ఏలూరు కాల్వ మధ్యరోడ్డు మీదుగా వెళ్లాను. ఆ రోడ్డు మీదుగానే సున్న మీదుగా ఆకిరిపల్లి వెళ్లాలి. నేను ఆ రోడ్డుపై బందరు, బెజవాడ రైల్వే కెబిన్ క్రాసింగ్ వరకు వెళ్లాను. అప్పుడు ఆ గేటు వేసి ఉంది. గేటువద్ద ఎత్తుగా ఉన్నందున గేటుకు 25 గజాల దూరంలో ఆపు చేశాను. లారీ ఆపిన వెంటనే టైర్లను ఆర్పలేదు. లారీ ముందు 5 గజాల దూరంలో ముద్దాయి సోతరాజు సైకిల్ హాండిల్ పుచ్చుకుని ఉన్నారు. ఆయన రోడ్డుకు ఎడమ ప్రక్కగా ఉన్నారు. ఆయనకు దగ్గరగానే ఏలూరు సైకిల్ స్టాండు వేసి ఉంది. ముందు వా కుర్రాడు లారీ నుంచి దిగి, బహిర్భూమికి ఏలూరు కాల్వవైపు వెళ్లాడు. టైర్లు తీసివేసి నేను బండి దిగాను. నేను లారీ దిగిన రెండు నిమిషాలలో రెండవ ముద్దాయి రామచంద్రరాజు బెజవాడ రైల్వే స్టేషను వైపు నుంచి రైలుకట్ట వెంబడి రావడం చూశాను. పోతరాజుగారి వద్ద ఉన్న సైకిలును ఆయన తీసికొన్నారు. అప్పుడు వా రిరువురూ నా లారీ వెనుక వైపున ఆ రోడ్డు వెంబడి వెళ్లి పోయారు.

పోలీసు స్టేషనుకు సాక్షి ప్రయాణం

"అప్పుడు వాకు ఫెజ్జోనీపేట వైపు నుంచి పెద్ద కేకలు వినిపించాయి. పొగ కనుపించింది. నేను ఏలూరు కాల్వపై ఉన్న రైల్వే వంతెనను దాటి బ్రాంచ్ 5 పోలీసు స్టేషనుకు వెళ్లాను. అక్కడ హెడ్ కాన్‌స్టబుల్ ఉన్నాడు. ఇళ్లు కాలిపోయాయని ఫైర్ స్టేషనుకు ఫోన్ చేయమని ఆయనతో అన్నాను. ఆయన ఫోన్ చేశాడు. అంత క్రితమే తమ ఫైర్ ఇంజనులు ఫెజ్జోనీపేట వెళ్లి పోయాయని వారి నుంచి సమాధానం వచ్చింది. కాన్‌స్టేబుల్ నా పేరు తీసుకున్నారు. అప్పటికి రైల్వే గేటులు తెరిచారు. నా లారీ తీసుకుని ఆకిరిపల్లి వెళ్లిపోయాను.' అయిదు రోజుల తర్వాత సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు నన్ను విచారించారు."

క్రాస్‌పరీక్షకు జవాబు

డిఫెన్స్ న్యాయవాది శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహం క్రాస్ పరీక్షలో

ఆహారశాఖలపై ముఖ్య మంత్రుల పెత్తనం

పరిస్థితిని ఎదుర్కొనడానికి ఏకైక మార్గం: రాజ్యసభలో సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: దేశంలో ఆహార క్లిష్టస్థితికి, ధరల పెరుగుదలకు ప్రభుత్వమే పూర్తిగా బాధ్యం అని ప్రతిపక్షాల నభ్యులు నేడు రాజ్యసభలో ఆహార సమస్యపై జరిగిన చర్చలో ఆరోపించారు. ఈ సమస్య సవ్యంగా పరిష్కారం కావలంటే రాష్ట్రాలలో ఆహార వ్యవసాయశాఖలను ముఖ్యమంత్రులే పుచ్చుకోవాలని. దానిని సరిగా నిర్వహించలేకపోతే అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొనడానికి వారు సిద్ధంగా వుండాలని శ్రీ ఏ. డి. మణి సూచించారు.

ప్రభుత్వమే గనుక కొంత దూరదృష్టితో వ్యవహరించి, గతకొలకాలంలో తగినంతగా "బఫర్ నిల్వలను" సమకూర్చుకుని వున్నట్లయితే, ఇప్పుడు దేశం ఎటువంటి క్లిష్టస్థితిని ఎదుర్కొనవలసివచ్చేది కాదని ప్రతిపక్షాలవర్గాలవారితోపాటు కొందరు కాంగ్రెస్ సభ్యులుగూడా విమర్శించారు.

ఇప్పుడు ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారాన్ని, అందుకోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటును చాలామంది సభ్యులు హర్షించారు. ఈ కార్పొరేషన్‌ను లాంఛనగా నెలకొల్పాలని కోరారు.

ఆహార సమస్య విషయంలో ఏర్పడిన క్లిష్టస్థితిని ప్రతిపక్షవర్గాలు ఉపయోగించుకుంటున్నాయన్న వాదాన్ని జనసంఘం నాయకుడు శ్రీ వాజపేయి ఖండించారు. "ప్రభుత్వం తప్పుడు విధానాలను అనుసరించడం వల్ల ఈ క్లిష్టస్థితి ఏర్పడింది. ఈ నైపథ్యంలో ప్రతిపక్షాలు భాగం పంచుకోవు" అన్నారు.

ధరలను అదుపులో పెట్టలేకపోయినందుకు శ్రీ ఏ. డి. మణి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆఖరికి ఢిల్లీలోగూడా ప్రభుత్వం ధరలను తగ్గించలేక పోయిందని విమర్శించారు. శ్రీయుతులు డి. పి. కర్మార్కర్, ఎం. గోవింద రెడ్డి, కే. వి. రఘునాథరెడ్డి, ఆహారమంత్రి ఆహార సమస్యను పరిష్కరించడంకోసం చేస్తున్న ప్రయత్నాలను, ప్రదర్శిస్తున్న ప్రతిభను మెచ్చుకున్నారు.

దేశంలో బీదలకు ఆహార ధాన్యాలు సరసమైన ధరలకు లభ్యమయ్యేట్లు చూడాలని శ్రీ కర్మార్కర్ సూచించారు. ఆహార ధాన్యాల పంపిణీ వ్యవహారంలో ప్రభుత్వం ప్రవేశించినప్పుడే ఇది సాధ్యం కాగలదని సూచించారు.

ఆహారపు పరుకుడును కుదుపుపెట్టుకొని బ్యాంకులు ఇస్తున్న అడ్వాన్సులు కారణంగా ధరలు పెరిగాయని, బ్యాంకులను జాతీయం చేయడంద్వారానే ఈ విపరీత స్థితిని అరికట్టడం సాధ్యం కాగలదని శ్రీ రఘునాథరెడ్డి వాదించారు.

దేశీయ కళల పునరుద్ధరణ

కంచి కామకోటి పీఠాధిపతి సలహా

కాంచీపురం, సెప్టెంబర్ 16 : ఈ దేశములో ప్రజల జీవితాలను రూపొందించిన దేశీయం సాంప్రదాయసిద్ధమైన కళలను పునరుద్ధీపింపజేయడం అవసరమని కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య చెప్పారు.

సెప్టెంబరు 22 నుండి జరుగనున్న నవమ్ము సందర్భమున ఎత్తికావలసినవారితో మాట్లాడుతూ పట్టణాల్లో చదువుకున్నవారి లోకన్న పల్లెలో చదువుకోవారిలో విజ్ఞానీతి, దాతృత్వము, పరోపకారము, విధేయత, పెద్దల ఎడల గౌరవము ఎక్కువగా గోచరిస్తున్నాయని పీఠాధిపతి అన్నారు.

విద్యావ్యాప్తి ఇంతగాలేని పూర్వకాలంలోనే ప్రజలలో మరింత సంస్కృతి వున్నట్లు ఇందుకు కారణము ప్రధానముగా రామాయణం, భారతములాంటి పురాణగాథలు ఆధారమైన కళాభిమానము అయివుండవచ్చని వారు చెప్పారు.

శనివారంనాడు కరాచీకి సుకర్నో ఆగమనం

కరాచి, సెప్టెంబరు 17: ఇండోనీషియా అధ్యక్షుడు డా. సుకర్నో శనివారంనాడు పాకిస్తాన్‌కు వస్తున్నారు. ఆయన ఒక్కరోజు పాకిస్తాన్‌లో గడుపుతారు. కరాచీలో దిగిన వెంటనే రావల్‌పిండికివెళ్లి, అధ్యక్షుడు అయూబ్‌తో మంతనాలు జరుపుతారు.

డా. సుకర్నో వైద్యంకోసం నియన్నాకు పోతూ దారిలో ఇక్కడ దిగుతున్నారు.

లెనిన్, స్టాలిన్ తెచ్చిన మార్పులు

రాధాకృష్ణన్ వ్యాఖ్య

యాల్టాలో స్వాగతం

యాల్టా (యాల్టా), సెప్టెంబరు 17, యాల్టాకు కొలది కిలోమీటర్ల దూరంలో వున్న ఆర్టెక్‌లో 400 మంది యంగ్ పయనీర్ స్కౌట్స్, గైడ్స్ నిన్న జమ్‌క్యాంపులో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఘనమైన స్వాగతమిచ్చారు.

"శాంతి, స్నేహాలు వర్ధిల్లాలి" అనే నినాదాలుచేస్తూ రాష్ట్రపతికాకు హర్షధ్వానాలు చేశారు. సల్లసముద్రానికి ఎదురుగా కొండపై గ్యాలరీలుగా చుట్టూ మెట్లు ఏర్పడి అరుబయలు క్రీడాంగణంగా ఆ ప్రదేశం కన్పట్టింది. బాలబాలురు నృత్య, గాన, సంగీతప్రదర్శనాలు ఇచ్చారు.

పలుభాషలలో "ప్రపంచశాంతి వర్ధిల్లాలి" అనే నినాదాలు వ్రాయబడిన బ్యానర్లు స్టేడియమ్ అంతటా పెట్టబడినవి. డాక్టర్ రాధాకృష్ణన్‌కు, భారతప్రజకు అభినందనలుతెలిపే బ్యానర్‌లుకూడా కలవు.

రాష్ట్రపతి ఆవస్థానంలో ఆసీనులౌతున్నప్పుడు "భారత్–రష్యా భాయ్‌భాయ్" అన్న నినాదాలతో స్టేడియమ్ దద్దరిల్లినవి.

ప్రదర్శనానంతరం డాక్టర్ రాధాకృష్ణన్ పయనీర్‌క్యాంపు గౌరవసభ్యుడు చేయబడినారు.

అనంతరం ఆయనమాట్లాడుతూ సభ్యులు యావజ్జీవమూ ఈ శిబిరాలకొచ్చాలను పాటింపగలరనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

వైజ్ఞానికప్రదర్శనకు హాజరు

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఆయన పరివారము గతరాత్రి సింఫర్ సోల్‌టాప్‌గా ర్డెన్‌లో ప్రదేశ సైనికుల నృత్య సంగీత ప్రదర్శనాలను తిలకించారు. వారి కళా విన్యాసమును భారత ప్రముఖులు ప్రశంసించారు.

లెవడియా ప్రాసాదం సందర్శన

1945 లో అగ్రనాయకత్రయం (రూజ్వెల్ట్, చర్చిల్, స్టాలిన్ సమావేశం జరిపిన లెవడియా ప్రాసాదాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న సందర్శించారు. సల్లసముద్రతీరంలో ఒక చిన్న కొండపై ఈ భవంతివున్నది.

రెండవ జార్‌జోర్‌వ్‌కు చెందిన ఈ భవంతి 1923 లు లెనిన్ ఆదేశంప్రకారం కార్మికుల ఆరోగ్య కేంద్రంగా మార్చబడింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో ఈ మహాభవనం కొద్దికాలం జర్మనుల ఆక్రమణలో వున్నది.

అగ్రనాయకత్రయం సమావేశమైనగదిలో ఇప్పటికీ రవుండ్ టేబుల్‌వున్నది. గదినుంచి బైటకు వచ్చినమీదట రాధాకృష్ణన్ ముచ్చటిస్తూ "జార్జి చక్రవర్తుల ఈ మహాప్రసాదాన్ని లెనిన్ కార్మికుల శారీరక ఆరోగ్యవృద్ధి కేంద్రంగా మార్చారు. తదుపరి జరిగిన యాల్టా మహాసభ ప్రపంచం మానసిక వ్యాధులను నిర్మూలించ యత్నించింది" అని అన్నారు.

రష్యాతో ఘర్షణకు దిగే ఉద్దేశ్యం అమెరికాకులేదు

సమితి శాంతి ఖర్చుల బకాయిల వివాదంపై అడ్లాయ్ స్టీవెన్సన్ వివరణ

సమితి కార్యాలయం (న్యూయార్క్), సెప్టెంబర్ 17 : సమితి యియమావళిలోని 19 వ అధికరణాన్ని వర్తింపజేసే విషయంలో సోవియట్‌యూనియన్‌తో ఘర్షణపడటం తమ దేశానికి యిష్టంలేదని ఐక్యరాజ్యసమితిలోని అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్, నిన్న ఉదయం ఆఫ్రో షియన్‌వర్గానికి తెలియజేశారు.

సమితికి తాను చెల్లించవలసిన బకాయిలను నవంబర్ 10 వ తేదీనాటికి సోవియట్‌యూనియన్ చెల్లించనిపక్షంలో, సర్వప్రతినిధిసభ అరోజున సమావేశమైనప్పుడు, చట్టప్రకారము చర్య నడుస్తుందని అయన చెప్పారు.

సమితి శాంతిరక్షణ చర్యలక్రింద ఆయా దేశాలు యివ్వతేలిన బకాయిలను గురించి, 19 వ అధికరణాన్ని అన్వయింప జేయటాన్ని గురించి తదుదేశయోక్త వైఖరిని విశదీకరించే నిమిత్తం, స్వయంగా తన అభ్యర్థనపై ఏర్పాటుచేయబడిన ఆఫ్రోషియాదేశాల సమావేశంలో ప్రసంగిస్తూ అమెరికన్ ప్రతినిధి పైవిధంగా తెలియజేశారు.

ఇదే సందర్భంలో కొద్దిరోజుల క్రిందట జరిగిన గోష్ఠిలో సోవియట్ ప్రతినిధి శ్రీ మొరజోవ్ పాల్గొని తమ దేశయొక్క విధానాన్ని వివరం చేసిఉన్నారు.

ఈ రెండు అగ్రరాజ్యాలమధ్య ఘర్షణ తప్పదనే తోస్తున్నదని ఆఫ్రోషియన్ ప్రతినిధులు, ఆ సమావేశానంతరం తెలిపినారు.

సమితి సర్వ ప్రతినిధిసభ నిర్వహిస్తున్న శాంతిరక్షణ చర్యలకు కొన్నిటికొగిని, అన్నిటికొగాని చెల్లించటానికి, సోవియట్ యూనియన్, ఫ్రెన్చ్, యింకా అనేక దేశాలు నిరాకరిస్తున్నాయి.

ఈ ఖర్చులక్రింద సోవియట్ యూనియన్ యివ్వతేలిన బాకీలు, యిప్పుడు తన రెండేళ్ల మదింపులను దాటిపోయింది.

సోవియట్ యూనియన్, యీ బాకీలను చెల్లించకపోతే, సమితి యియమావళిలోని 19 వ అధికరణం క్రింద సమితిలో ఓటు చేయజాలదని అమెరికా వాదిస్తున్నది.

శ్రీ స్టీవెన్సన్ మాట్లాడిన తరువాత, తాను చేయగలిగినదేమైనా ఉన్నదేమో పరిశీలన ప్రారంభించింది.

జి. సి. ఐ. యం డాక్టర్ల హోదా, అర్హతలు

ప్రభుత్వానికి హౌస్‌సర్జన్ల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెం 16: జి. సి. ఐ. యం. డాక్టర్ల హోదా, ఉద్యోగార్హతలపై నిర్దుష్టమైన నిర్ణయం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ జి. సి. ఐ. యం. హౌస్ సర్జనులసంఘం ప్రభుత్వాన్ని కోరింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బి.సి.జి. కార్యక్రమం, మలేరియా, మశూచిలాంటి వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలలో జి. సి. ఐ. యం. డాక్టర్ల సేవలను వినియోగించవచ్చునికూడా సంఘంవారు సూచించారు.

కన్వీనరు డాక్టరు సంజీవన్ వర్మీడ్, శాసనసభ్యుడు శ్రీ భాజా మెయినుద్దీన్‌లు, ఇరాత పత్రికాప్రతినిధులు సమావేశములో జి. సి. ఐ. యం. ల సమస్యలను వివరించారు.

జి. సి. ఐ. యం. తరగతి 1961 లో ప్రారంభించబడిందని దీని వ్యవధిని ఒక సంవత్సరము నిర్బంధ హౌస్‌సర్జన్‌షిప్‌గాక అయిదు సంవత్సరాలని పిలుతెలియజేశారు, అలోపతి బోధనకు సంబంధించినంతవరకు సబ్జక్టులు యం. బి. బి. యస్. కు దీనికి సమానమనీ, ఇతర రాష్ట్రాలలో ఇంటర్‌గ్రేటెడ్ డిగ్రీలు వున్నవారిని యం. బి. బి. యస్. లతో సమానముగా పరిగణిస్తున్నట్లు తెలియజేశారు.

మొత్తము జి. సి. ఐ. యం, లు 400లు వున్నారు. వీరిలో 150 మందికి హౌస్ సర్జన్‌సిప్ పూర్తిఅయింది. కాని ఇంతవరకు వారికి ఎక్కడా ఉద్యోగాలు లభించలేదు.

నైపుణ్యం, ప్రజారోగ్యశాఖలలో అవకాశము ఇచ్చి సహాయం చేయవలసిందిగాకూడా ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ పచ్చవ పాపయ్యగారి సతీమణి కాలధర్మం

విజయవాడ, సెప్టెం 16: విజయవాడ వ్యాపార ప్రముఖులు శ్రీ పచ్చవపాపయ్య చౌదరిగారి సతీమణి శ్రీమతి వెంకట సుబ్బమ్మగారు ఈ రోజు ఉదయం తెల్లవారుజామున స్వర్గస్థులైనారు. వీరివయస్సు 57. ముగ్గురు కుమార్తెలు కలరు.

మంత్రుల ఆస్తులు

కేంద్రంచే సూత్రావళి ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15: కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం మంత్రుల విషయమై రూపొందించిన ముసాయిదా సూత్రావళిని వేడెక్కడ కేంద్ర ప్రభుత్వం ఉత్యున్నత స్థాయిలో పరిశీలించి ఆమోదించింది.

ఈ నియమావళి ప్రకారం మంత్రులు పదవి స్వీకారం ముందు తమ ఆస్తిపాస్తులు, అప్పులు వివరంగా చెప్పి పదవిలో వున్నంత కాలమూ వార్షిక నివేదికలు అందజేస్తూ వుండాలి.

కేంద్రమంత్రులు భారత ప్రధానికి, రాష్ట్రమంత్రులు ముఖ్యమంత్రికి ఆ వివరాలు తెల్పాలి.

ప్రభుత్వంతో వ్యాపార వ్యవహారాలు వున్న వ్యక్తుల అభివృద్ధి సత్కారాలను మంత్రులు స్వీకరించడం నిషిద్ధం.

ప్రభుత్వంతో వ్యవహారాలు నడుపుకొంటున్న వారినుంచి బహుమతులను మంత్రులు స్వీకరించడం కూడా నిషేధించబడినట్లు తెలుస్తున్నది.

బుధవారంనాడు లోక్‌సభలో విశ్వాసరాహిత్య తీర్మానం పై చర్చ జరిగినప్పుడు దేశీయాంగ మంత్రి శ్రీ నందా జోక్యం కలుగ జేసుకొని ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించ వచ్చునను కొంటున్నారు.

ఆస్పత్రుల నిర్వహణ పరిశీలనకు సంఘం

ఆరోగ్యశాఖ మంత్రికి తన్నేటిలేఖ

హైదరాబాదు, సెప్టెం 16 : ఆస్పత్రుల నిర్వహణగూర్చి పరిశీలించి వాని అభివృద్ధికి ప్రభుత్వానికి సూచనలుచేసే నిమిత్తము ఒక కమిటీని లేదా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి నేషనల్ డెమొక్రట్ల నాయకుడు శ్రీ తన్నేటి విశ్వనాథం సూచించారు.

రాష్ట్రప్రజారోగ్యం, వైద్యశాఖలమంత్రి శ్రీ ఎన్. ఆర్. పై. ఓబరాయ్‌ప్రసాద్‌కు ఒక లేఖవ్రాస్తూ 'రోగులపట్లమాపే శ్రద్ధను బట్టి ప్రభుత్వముయొక్క సంచితనము ఆధారపడి వుంటుందని" శ్రీ విశ్వనాథం తెలియజేశారు.

రాష్ట్రరాజధానిలోవ ఒక ప్రముఖ ఆస్పత్రిని ఉదహరించి అక్కడ కుక్కలు, కాకులు, యథేచ్ఛగా తిరుగుతున్నట్లు, శ్రీ విశ్వనాథం చెప్పారు. పాయఖానాలలో పంపులు లేవని, అధికారుల ప్రవర్తనవల్ల పక్షపాతమునకు అవకాశము ఏర్పడుతున్నదని, పేదరోగులను సరిగా చూడక అనేకమందులను బజారులో కొనుక్కోమంటున్నారని శ్రీ విశ్వనాథం అన్నారు.

ఏ వ్యక్తిపైనా ఉద్యోగిపైనా ఫిర్యాదు చేయడం తమ ఉద్దేశ్యముగాదని, నివారించ బడుతాయనేఆశతో ప్రస్తుతమువున్న దుర్భర పరిస్థితులను మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

నెహ్రూ-అబ్దుల్లా చర్చల వృత్తాంతం

బయటపెట్టే వీలులేదని రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: జవాహర్‌లాల్‌నెహ్రూ షేక్ అబ్దుల్లాలమధ్య నడచిన సంభాషణల 'సంగ్రహ వృత్తాంతం' ప్రభుత్వంవద్ద కలదనీ, రహస్యమైనదికాబట్టి అందులోది ఏమీ వెల్లడించ వీలు పడదనీ విదేశీ వ్యవహారాలమంత్రి స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో తెలిపారు.

శ్రీ స్వరన్ సింగ్, శ్రీ ఎ.డి. మణి ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఈ విషయం చెప్పారు. భారత దేశంలో జమ్ము కాశ్మీర్ భాగాన్ని చేరికపై భారత ప్రభుత్వం తీసుకున్న వైఖరి ఆ వృత్తాంతంలో ఉన్నదా అని శ్రీ మణి అడిగారు.

శ్రీ రామ్‌సహాయ్ అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా శ్రీ స్వరన్ సింగ్ ఇట్లా తెలియజేశారు. భారత్ పాకిస్తాన్‌ల విభేదాలను పరిష్కరించటానికి గల అవకాశాలను పరిశీలించ, రెండు దేశాల మధ్య స్నేహ సహకారాలతో కూడిన సంబంధాలు ఏర్పడేటట్లు చేసేందుకు గాను పాకిస్తాన్ అధ్యక్షుడు భారత ప్రధానీ కలుసుకునే సమయం కోసం భారత్ ప్రభుత్వం ఎదురు చూస్తున్నది.

పాకిస్తాన్ అధ్యక్షుడు జూలై 24 న చేసిన ప్రకటనను బట్టి, కాశ్మీర్ విషయంలో భారత దేశం ఇప్పుడు కొత్త ప్రతిపాదన ఏదో చేయాలని అయన కోరినట్లు కనిపిస్తుంది. ప్రత్యేకించి ఆ విషయమై భారత ప్రభుత్వం కొత్తగా ఏమీ ప్రతిపాదించక పోయినా శాంతియుత సంభాషణలు సంప్రతింపుల ద్వారా విభేదాలను పరిష్కరించుకునే విధానాన్నే ఈ దేశం ఇది వరకు ఇప్పుడు కూడా అవలంబించిందనెది సుప్రసిద్ధమైనదే.

దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కొంతమంది ఉన్నత వ్యక్తులు ఇచ్చే ఉత్తమ సలహాలను ప్రభుత్వం పెడచెవిని పెట్టి 'ధీరత్వం చూపుతున్నదా అని శ్రీ జి. రామచంద్రన్ అడిగారు.

శ్రీ స్వరన్‌సింగ్ దానికి ఇట్లా జవాబు చెప్పారు: అలువంటి సలహాలను పెడచెవిని పెట్టే 'ధీరత్వమూ' చూపడం లేదు. ఎవరో చెప్పారుకదా అని విధానానికి వ్యతిరేకమైన వాటిని అంగీకరించే ధీరత్వమూచూపటంలేదు.

ప్రభుత్వంత ఏకీభవించలేనివారు ప్రభుత్వ విధానానికి అనుగుణం కాని ప్రకటనలను చేస్తూ ఉన్నంత మాత్రాన ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోబోదని గట్టిగా చెప్పదలుస్తున్నాను.

సర్వసేవా సంఘం ప్రచురించిన ఒక కరపత్రంలో భారతదేశ సమగ్రతను ప్రచురిస్తూ కాశ్మీరును వేరుగా చూపించారని, ఆ సంఘం పై చర్య ఏమైనా తీసుకున్నారా అని శ్రీ చంద్రశేఖర్ ప్రశ్నించారు.

ఆ కరపత్ర ప్రకాశకులు తమ వైఖరిని వివరించారనీ, తరిమిలా ప్రచురణలలో ఆ పొరపాటును సరిచేస్తామని హామీ ఇచ్చారని ప్రధాని జవాబు చెప్పారు.

ఆ కరపత్రంలోని అంశాలు ఆ దేశ సమగ్రతను ప్రచురించిన తీరును బలపరిచేవిగా ఉన్నవనీ కనుక ఆ తప్పు బుద్ధిపూర్వకంగా చేసినట్లే కనిపిస్తున్నదనీ శ్రీ కే.పి. సిన్హా అన్నారు.

దాని మీదట, ఆ అంశాలలోకూడా ఏదైనా తప్పు ఉంటే చూసి, దానిని దిద్దింపటానికి సవరిన చర్య తీసుకొంటామని ప్రధాని అన్నారు.

దొంగ సహకార సంఘాల సమస్య

తొలగించడానికి చర్యలు: డే వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 15: దొంగ సహకార సంఘాలను తొలగించడానికి, బలహీనమైన సహకార సంఘాలను "రద్దుచేయడం–ఇతర సంఘాలతో కల్పడం" ద్వారా బలపరచడం మొదలైన పనులు జరిపించడానికి తమశాఖ తగుచర్యలు తీసుకుంటున్నదని కేంద్ర సమాజ వికాస సహకారశాఖామంత్రి శ్రీ ఎస్. కె. డే తమశాఖ తాలూకు సంప్రదింపుల సంఘంలో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

దొంగ సహకార సంఘాల ఏరివేతకుగాను తగుచర్యలను సూచించేందుకు అప్పుడే ఒక సంఘం ఏర్పాటు చేయబడినట్లుగూడా అయన ఈ సంఘానికి తెలియజేశారు.

ప్రైవేటురంగం, ప్రభుత్వరంగాలమధ్య తుల్యస్థితి సాధనకు, ఆ రెండు రంగాలను సరిదిద్దుతూ వుండేందుకు సహకారోద్యమం పనిచేయవలసి వున్నదని, అట్లా పనిచేస్తున్నదని, వంచాయతీరాజ్, సహకార సమాజాలు ఒకదానికొకటి ఆటంకంగా పనిచేస్తూ వుండరాదని శ్రీ డే అన్నారు.

తమశాఖలో వివిధ భాగాలమధ్య సమన్వయం పుష్కలంగా వున్నదని, సహకారోద్యమం బలహీనతగావున్న రాష్ట్రాలలో ఈ కృషియా జరుగకపోయి వుండవచ్చునని అన్నారు.



Moulis

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.